# మూడో రోజు కూడా దొరకని మందు



**వై రామవరం, పెన్ పవర్,అక్టోబర్ 18 :** ప్రైవేట్ మద్యం దుకాణాలు తెరుచుకోకపోవడంతో మూడో రోజు కూడా మందు బాబులకు నిరాశే ఎదురయిందని అంటున్నారు. గతం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ మద్యం దుకాణాలు బంద్ కావడంతో, ఈనెల 16వ తేదీ నుండి మద్యం అమ్మకాలు జరుగుతాయని తెలిపారని అంటున్నారు. లాటరీలో షాపు దక్కించుకున్న వ్యక్తి నేటి వరకు షాపు ఓపెన్ చేయలేదని అంటున్నారు. మూడు రోజుల నుండి షాప్ వద్దకు వచ్చి నిరాసతో వెనుతిరిగి వెళ్ళవలసి వస్తుందని మందుబాబులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ సిబ్బంది స్పందించి వెంటనే ప్రైవేట్ బ్రాందీ షాప్ తెరిపించుటకు చర్యలు తీసుకోవాలని మందుబాబులు కోరుచున్నారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు



# ఇసుక సరఫరా విధానంలో ఆటంకాలు లేకుండా చూడాలి

**– కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 18 :** ఆన్లైన్ ఇసుక సరఫరా విధానం లో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని, అందుకు అనుగుణంగా అవసరమైతే ఆఫ్ లైన్ విధానంలో గత పద్ధతినే అనుసరించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ఇసుక బుకింగ్ విధానం నుంచి రవాణా వ్యవస్థ వరకూ ఎటువంటి ఆటంకం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్లైన్ లో బుకింగ్ విధానం లో సాంకేతిక పరమైన సమస్య వలన బుకింగ్ జరిగిన పక్షంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని ఆ మేరకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలన్నారు. సీజ్ చేసిన ఇసుక ను ప్రభుత్వ పనుల కోసం వినిగించుకోవాలన్నారు. ఇసుక రవాణా వ్యవస్థ కోసం ఎంప్యానల్ మెంటు అయిన వాహనాల ద్వారా చేపట్టాలని, ఇందు కోసం అసోసియేషన్ తరపున ఒకరిని కేటాయించేలా వారితో మాట్లాడాలన్నారు. స్థానికంగా సమస్య పరిష్కారం కోసం క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఇసుక, మట్టి, గ్రావెల్ ద్రవ్యకాలు కోసం అనుమతులు తప్పనిసరన్నారు. ప్రతి ఇసుక రిచ్ కి సమీపంలో ఉన్న సచివాలయం ద్వారా ఇసుక రవాణా కోసం టోకెన్ జారీ చెయ్యాలని, ప్రతి 10 ఆర్డర్లు కు ఒక పోలీసు బందోబస్తు నడుమ ఇసుక సరఫరా పాయింట్ నుంచి ఇసుక సరఫరా విధానం పర్యవేక్షణా చేపట్టాల్సి ఉంటుందనీ కలక్టర్ ఆదేశించారు. ఈమేరకు స్థానిక డి ఎస్పీ తో ఆర్డీవో సమన్వయం చేసుకోవాలన్నారు. బోట్స్ మ్యాన్ సొసైటి లకి ఇసుక లోడింగ్ చార్జీలు సంబంధించి వెంటనే చెల్లింపులు జరపాలని జాయింట్ కలెక్టర్ ఈమేరకు చేయాలన్నారు.

# ప్రజా విజ్ఞాపనల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలి





**● అధికారులకు స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 18 :** ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన ప్రజా విజ్ఞాపనల పట్ల అధికారులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ పేర్కొన్నారు.

శుక్రవారం కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదులపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ హెచ్ ఎస్.భావనతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం అందిన ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అర్జీదారుల సంతృప్తే ప్రధాన లక్ష్యంగా సక్రమమైన పరిష్కారాలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. గత 15 రోజులలో వచ్చిన దరఖాస్తులపై ప్రతివారం సమీక్షించడం జరుగుతుందన్నారు. ఇందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ సమీక్షలో ఇప్పటివరకు పరిష్కారమైన దరఖాస్తులు, పరిష్కరించినవి సంతృప్తికరంగా ఉన్నయా.. లేవా, ఇంకా ఎన్ని అర్జిలను పరిష్కరించాలి, పరిష్కరించక పోవడానికి గల కారణాలు అన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క ఫిర్యాదు గురించి సంబంధిత అధికారులు పూర్తి అవగాహనతో సమావేశానికి హాజరుకావాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లా స్థాయి అధికారులతో పీజీఆర్ఎస్ సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జేసీ, ట్రైనీ కలెక్టర్ లతో కలిసి హౌసింగ్, జాతీయ ఉపాధి హామీ పథకం పనుల గ్రౌండింగ్, మంచినీరు ట్యాంకులకు క్లోరినేషన్, పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నాణ్యత తనిఖీ, పీఎం సూర్య ఘర్ వంటి అంశాలపై ఎంపీడీవోలు ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టి స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చూడాలన్నారు. అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు గ్రౌండింగ్ పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలన్నారు.అక్టోబర్ చివరనాటికి జిల్లాలో అన్ని ప్రాంతాల్లో మంచినీటి ట్యాంకుల క్లోరినేషన్ పనులు పూర్తి చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ యోజనపై మండల స్థాయిలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ రెవెన్యూ అంశాల ప్రగతి, డంపింగ్ యార్డ్స్, బరియల్ గ్రౌండ్స్, జాతీయ రహదారులు, పారిశ్రామికీకరణకు అవసరమైన భూమి గుర్తింపు వంటి అంశాలపై మండల స్థాయి రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో మండల స్థాయి అధికారులు రెవిన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రగతి కనపరచాలన్నారు. ప్రాముఖ్యంగా పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసే విధంగా మండల పరిధిలో పారిశ్రామికరణకు, బరియల్ గ్రౌండ్స్, డంపింగ్ యార్డ్, జాతీయ రహదారులకు అవసరమైన ప్రభుత్వ భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.సమావేశంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, కాకినాడ,పెద్దాపురం ఆర్డీవోలు,ఎంపీడీవో, తహసీల్దార్లు, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ ఫోటో ఫ్లెక్సీ చించివేత




**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 18:** మంత్రి లోకేష్ నిర్వహించిన ప్రజాదర్బార్లో తన భూమి సమస్య పరిష్కారమైందంటూ అందుకు కృతజ్ఞతను తెలియజేస్తూ కాకినాడ నగరంలోని చలికి వీరేంద్ర అనే వ్యక్తి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు గురువారం తెల్లవారుజాము దాటిన తర్వాత చించి వేశారు. ప్రభుత్వ ఐటిఐ వెనుకనున్న ఈ భూమిపై పలువురు నకిలీ దస్త్రాలు సృష్టించి కాజేయాలని ప్రయత్నించారని ఆ విషయాన్ని మంత్రి లోకేష్ నిర్వహించిన ప్రజాదర్బార్లో వివరించి తన భూమికి సంబంధించిన పత్రాలను అందించానని వీరేంద్ర చెప్పారు. దీంతో ఆ దర్బార్లో తన భూమి సమస్య పరిష్కారమై తన ఆధీనంలోకి వచ్చిందంటూ లోకేష్ కోసం కృతజ్ఞతగా ఈ ఫ్లెక్సీని వీరేంద్ర ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీని చించివేసిన వారిపై చర్యలు చేపట్టాలని వీరేంద్ర కోరుతున్నారు. ప్రభుత్వం అధికారంలో ఉండి కీలక పాత్ర పోషిస్తున్న లోకేష్ ఫోటోతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చించి వేయడం పట్ల వీరేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# రాత్రి ఇసుక తోలకం అక్రమమా సక్రమమా ?



**కుక్కునూరు,పెన్ పవర్,అక్టోబర్ 18 :** ఉచిత ఇసుక విధానం పేదలకు వరంలా మారింది.చంద్రబాబు నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు.కానీ ఉచితం పేరుతో అక్రమాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని చెప్పటంతో కొందరికి ఏం చేయాలో తెలియటం లేదు.ప్రభుత్వం వచ్చిన కొత్తలో ఉచిత ఇసుక రవాణాలో అక్రమ ఇసుక రవాణా జరగడంతో టాస్క్ ఫోర్సు బృందం గతంలో మూడు లారీలను సీజ్ చేయటంతో రాష్ట్రం మొత్తం కుక్కునూరు వైపు చూసింది.ఇదిలా ఉంటె ఎవరి గ్రామంలో వారు ఎడ్ల బండి పై గానీ,సొంత ట్రాక్టర్ల తో గానీ స్థానికంగా తోలుకోవచ్చని సీఎం చంద్రబాబు చెప్పటంతో ప్రజలకు మరింత చేరువైంది.ఇదే అదునుగా భావించిన కొందరు రాత్రి పూట రవాణా కు తెరలేపారు. సక్రమంలో అక్రమంలా సందేట్లో సడెమియా అన్నట్టు రాత్రుళ్ళు రవాణాకు తెరలేపారు.మరి రాత్రి పూట ఇసుక రవాణా అక్రమం అంటారా సక్రమం అంటారా అనేది చూడాలి.గురువారం రాత్రి కివ్వాక గ్రామంలో ట్రాక్టర్ల తో ఇసుక తొలకాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు.రాత్రి పూట తోలాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించగా నాగు అనే వ్యక్తి పేరును డ్రైవర్ చెప్పటంతో మండలం అంతా హాట్ టాఫిక్ గా మారింది.అసలు రాత్రి పూట తోలాల్సిన అవసరం ఏముందని ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు.రాత్రి ఇసుక రవాణా అక్రమమా సక్రమమా అనేది అధికారులు తెలపాల్సి ఉంది.సక్రమమే అయితే అందరూ రాత్రి పగలు తోలుకోవచ్చునా?లేక అక్రమం అయితే చర్యలు ఉంటాయో లేవో వేచి చూడాల్సిందే.

# పిల్లల రక్షణ కోసం త్రాగునీరు ,మరుగుదొడ్లు, కిచెన్ గార్డెన్స్, వసతులను కల్పించాలి. కలెక్టర్..





**లైన్ డిపార్ట్మెంట్ అధికారులుకి ఆదేశాలు**

**అమలాపురం పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,అక్టోబర్ 18:** మహిళల సామాజిక, ఆర్థిక సాధికారత, పిల్లల రక్షణ అభివృద్ధి కోసం త్రాగునీరు, మరుగుదొడ్లు, కిచెన్ గార్డెన్స్ వంటి మెరుగైన వసతులను కల్పించాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో వివిధ మౌలిక సదుపాయాలు సంపూర్ణ పోషణ వంటి అభివృద్ధి అంశాల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మండలాలు వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రాజెక్టుల అభివృద్ధికి లైన్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో మెరుగైన వసతులు కల్పనకై సమిష్టిగా పాటుపడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 340 అంగన్వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్ పెంపకానికి అనువుగా ఉన్న వాటిలో ఏడాది పొడవునా సీజన్ల వారీగా కిచెన్ గార్డెన్ పెంచేందుకు విత్తనాలు, జీవన ఎరువులు, ఎక్విప్మెంట్ పరికరాలను జిల్లా ఉద్యాన శాఖ ద్వారా సమకూర్చడం జరుగుతుందన్నారు. ఈ లోపుగా ఎన్ని అంగన్వాడీ కేంద్రాలు కిచెన్ గార్డెన్ పెంపకానికి అనువుగా ఉన్నది నివేదిక సమర్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో గుర్తించిన 101 మరుగుదొడ్ల మరమ్మత్తులని నవంబర్ నాటికి పూర్తి చేయాలని అదేవిధంగా నూతనంగా ప్రతిపాదించిన 89 మరుగుదొడ్లను స్థలాలు అందుబాటులో ఉన్నచోట్ల నవంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని, 248 అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీటి వసతులు కల్పించాల్సి ఉండగా వీటిలో 191 కొత్తగా తాగునీటి వసతులు, నీటి స్టోరేజ్, బోర్లు ఏర్పాటు వంటి సౌకర్యాలతో కల్పించాల్సి ఉందని స్థలాలు అందుబాటులో ఉన్న చోట వీటిని నిర్మా ణాలను పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ నీ ఆదేశించారు.స్థానికంగా వర్షపు నీటిని భూమిలో ఇంకింప చేయాల్సిన అవసరం స్థానికంగా ఉండదని ఆ యొక్క నిధులను ప్రత్యామ్నాయంగా అంగన్వాడీ కేంద్రాల ఫెన్సింగ్ ఏర్పాటుకు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అంగన్వాడీల సమీకృత శిశు అభివృద్ధి సేవల పథకాల అమలు ప్రక్రియ ద్వారా పోషకాహార లోపాలను చక్కదిద్దాలన్నారు. మహిళలు హింస వివక్ష లేని వాతావరణంలో జీవించే విధంగా పాటుపడాలన్నారు. మహిళలు చిన్నారులు అభివృద్ధికి పూర్తి అవకాశాలతో సంపూర్ణ పోషణ అందించాలన్నారు. మహిళల సామాజిక, ఆర్థిక సాధికారతలను ప్రోత్సహించాలన్నారు. మహిళా సాధికారత మహిళల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఇతర చర్యల గురించి అవగాహన పెంపొందించాలన్నా రు. ఆడపిల్లల మనుగడ, రక్షణ సాధికారత నిర్ధారించడానికి సమన్వయంతో ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర ప్రభుత్వం గుర్తించి బాలికను రక్షించు చదివించు అనే పథకాన్ని తెచ్చిందన్నారు. అన్ని రంగాలలోను స్త్రీలు ముందంజ ఉండేలా ప్రోత్సహిస్తే పురుషులతో సమానంగా అభివృద్ధి పథం వైపు పయనించగలరన్నారు. మహిళల స్వయం ఉపాధిని బలోపేతం చేసే దిశగా ముద్ర రుణాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎం ఝాన్సీ రాణి, డిఆర్డిఏ పి డి డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్. ఈ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, ఆర్డబ్ల్యూ ఎస్ ఇంజనీర్లు, సిడిపివోలు పాల్గొన్నారు.



# అధిక దిగుబడి ఇస్తున్న నూతన వరి వంగడాలు

- ఏరువాక వ్యవసాయ శాస్త్రవేత్తల వెల్లడి.




**కడియం(జేగురుపాడు), పెన్ పవర్, అక్టోబర్ 18 :** కడియం మండలం జేగురుపాడులో ఒక రైతు వరి పొలంలో ప్రదర్శన నిమిత్తం వేసిన నూతన వరి వంగడాల ఎదుగుదల దిగుబడులను జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహరావు, డా. మానుకొండ శ్రీనివాసు కడియం ఏవో కె. ద్వారకాదేవితో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం ఈ పంట ఆసాజనకంగా ఉందని తెలిపారు. సార్వాలో పరిశోధన నిమిత్తం, రైతు పొలాల్లో నాటిన వంగడాలైన బిపిటి 2841, బిపిటి 2858, బిపిటి 3082, ఎంటియు 1275, ఎంటియు 1310, ఎంటియు 1271 వంటి నూతన రకాలు మంచి ఫలితాలు ఇస్తున్నయని అన్నారు. అలాగే సార్వాలో సాగుచేస్తున్న వరి నూతన వంగడాలైన బిపిటి 2841 (బ్లాక్ రైస్) రకం పంటపై ఎండాకు తెగులు, సుడిదోమ లేకుండా కంకి నిండా గింజలతో ఆశాజనకమైన దిగుబడి ఇస్తున్నదని, పంట కోత ప్రయోగంలో ఎకరాకు సార్వాలో 37 బస్తాల (75 కిలోలు) దిగుబడి నమోదయిందని తెలిపారు. నల్ల బియ్యం ఆరోగ్యానికి మంచిదని, పోషక విలువలు కలిగి ఉంటాయని, సేంద్రియ వ్యవసాయ విధానంలో పండిస్తే మంచి మార్కెట్లో డిమాండ్ వస్తుందన్నారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో కడియం వివిఎలు పి. సుధీర్ కుమార్, పి. కోటేశ్వర రావు, రైతులు పాతూరి వెంకట్రావు చౌదరి, బొడ్డు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణ సామగ్రి అందజేసిన జమాల్ ఖాన్




**చింతూరు, పెన్ పవర్, అక్టోబర్ 18:** కుమ్మూరు గ్రామానికి చెందిన కొరస దేశయ అనే గిరిజనుడు ఇల్లు గత వరదలకుపాడై పోవటం తో గ్రామస్తులు ఈ విషయాన్నీ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమల్ ఖాన్ దృష్టికి తీసుకు వచ్చారు. ఇంటి నిర్మాణానికి కావాల్సిన 6 సిమెంట్ రేకులు, 6 ఇనుప పైపులు తన ట్రస్ట్ ద్వారా అందజేసారు. ఈ కార్యక్రమ ములో కుమ్మురు గ్రామ పెద్దలు అణిగి చంద్రయ్య, మీడియం నాగేశ్వరావు, పోడియం రామిసెట్టి, కుర్సం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మావుళ్ళమ్మకు పల్లకి సేవ





**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 18:** ప్రక్కిలంక గ్రామ దేవత శ్రీ మావుళ్ళమ్మ తల్లికి ప్రతి పౌర్ణమికి గ్రామ ఆడపడుచుల చేత జలాభిషేకం, ధూప దీప నైవేద్యాలు సమర్పించడం ఆనవాయితీగా జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దీనిలో భాగంగా ఆశ్వీజ పౌర్ణమి గురువారం నాడు గ్రామ ప్రజలు అంతా ఏకస్తులై అమ్మవారికి పౌర్ణమి రోజు సాయంత్రం పల్లకి సేవను గ్రామంలో మొట్ట మొదటిసారిగా ప్రారంభించామని అన్నారు. ఈ పల్లకి సేవకు దుర్గా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని, గణపతి ఉత్సవ విగ్రహాన్ని సొలస గిరిధర్ గాంధీ, పద్మావతి దంపతులు గ్రామ ప్రజలకు అందించడం జరిగిందని అన్నారు. ఈ పౌర్ణమి పూజలు కానూరి కృష్ణ, నాగమణి దంపతులు, కానూరి శ్రీనివాసు దంపతులు పంచామృతాలతో అమ్మవారికి అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, పిల్లలు, పెద్దలు, గ్రామ ఆడపడుచులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి జలాభిషేకం చేసి, మహిళలు అమ్మవారి పల్లకిని మోసుకుంటూ ఊరేగి%శీ%పులో భాగంగా యువకులు బాణసంచా పేల్చుతూ, డప్పు వాయిద్యాలతో ఘనంగా గ్రామసేవ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శ్రీ మావుళ్ళమ్మ తల్లికి ప్రతి పౌర్ణమికి పూజలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని, ఆ చల్లని తల్లి ఆశీస్సులతో మా గ్రామంలో అందరికి మంచి జరుగుతుందని, ఆలయంలో ఇంకా చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయని, దాతలు సహకరిస్తున్నారని వారందరి కుటుంబాలు చల్లగా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

# పాపికొండల విహారయాత్ర బోట్లలో ఆకస్మిక తనిఖీ....



- 23లేదా25 తేదీలలో పాపికొండల విహారయాత్ర ప్రారంభం..
- ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి...
- తాసిల్దార్ సత్యనారాయణ, ఎస్సై కె.షరీఫ్.



**దేవీపట్నం,పెన్ పవర్,అక్టోబర్18:** మండలంలోని పోచమ్మ గండి ఆలయం వద్ద ఉన్న పాపికొండల విహారయాత్రకు అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈనెల 23లేదా25వ తేదీలలో పాపికొండల విహారయాత్రను ప్రారంభించడానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. అయితే పాపికొండల విహారయాత్రకు వెళ్లే బోట్లు యొక్క ఫిట్నెస్,లైసెన్సులు,ప్రభుత్వ నిబంధనలు,బోటు యాజమాన్యాలు,సక్రమంగా ఉన్నాయో లేదో అని దేవీపట్నం మండల అధికారులు తహసిల్దార్ సత్యనారాయణ,దేవీపట్నం ఎస్సై షరీఫ్,పరిశీలించారు.

దేవీపట్నం తహసిల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ... పాపికొండలు టూరిజానికి వెళ్లే బోట్లను సందర్శించి వాటి యొక్క పనితీరును పరిశీలించామని,త్వరలోనే ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని,ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనంతరం పాపికొండల విహారయాత్ర ప్రారంభమవుతుందని తెలియజేశారు. దేవీపట్నం ఎస్సై షరీఫ్ మాట్లాడుతూ..

పాపికొండల విహారయాత్రకు త్వరలోనే ప్రభుత్వం నుండి అనుమతులు వస్తాయని,పర్యాటకులు మద్యపానానికి,అసాంఘిక కార్యకలాపాలకు,దూరంగా ఉండాలని,అటువంటి వాటికి ప్రోత్సహిస్తే,బోటు యాజమాన్యంపై,పర్యాటకులపై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.






# సత్యవరం గ్రామానికే "లేఖ" వన్నె తెచ్చింది



**మెడికల్ సీటుపై పలువురు అభినందనల వెల్లువ**

**పెనుమంట్ర, పెన్ పవర్, అక్టోబర్ 18:** కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అన్నట్టు చిన్నతనం నుండే చదువులో రాణిస్తూ, ఉత్తమ ర్యాంకులు సాధిస్తూ నేడు నీట్-2024 లో మంచి ర్యాంకు సాధించి చెల్ల బోయిన లేఖ ఎంబీబీఎస్ ఫ్రీ సీటు సాధించి అందరి చేత శభాష్ అనిపించుకుంది. పెనుమంట్ర మండలం సత్యవరం గ్రామానికి చెందిన విద్యార్థిని లేఖ ఒకటి నుంచి ఏడో తరగతి వరకు స్థానిక వివేకానంద పాఠశాలలో, 8 నుండి 10వ తరగతి వరకు పాలకొల్లు భారతీయ విద్యా భవన్స్ లో, 11, 12 తరగతులు శశి విద్యాసంస్థలు వెలివెన్నులో విద్యను అభ్యసించింది. ఉచిత ఎంబిబిఎస్ సీటును సాధించి సత్యవరం గ్రామానికి వన్నెతెచ్చిన లేఖకు గ్రామం తరపున మిరియాల వెంకట శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండా ఎంబీబీఎస్ కు వెళుతున్న లేఖను గ్రామంలో పలువురు అభినందించి ఆశీర్వదించారు.

# ఎత్తిపోతలు ప్రాజెక్టుల రూపశిల్పి నెహ్రూ

**జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి జ్యోతుల**



**గొల్లప్రోలు అక్టోబర్ 18 పెన్ పవర్ :** ఎత్తిపోతలు, ప్రాజెక్టుల రూపశిల్పి జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుకలు సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి జ్యోతుల గంగాభవాని శ్రీనివాస్ కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ పేద విద్యార్థులకు అందించాలన్న నెహ్రూ సూచనలు సలహాలు మేరకు డైరీ పెన్ తోపాటు 200 నోట్ పుస్తకాలు అందించినట్లు తెలిపారు. మెట్ట ప్రాంతంలో సీనియర్ శాసన సభ్యుడి గా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చెయ్యాలని కోరినట్లు చెప్పారు. జ్యోతుల నెహ్రూ వంటి ఆదర్శ వంతమైన ఎమ్మెల్యే ను కలవడం గొప్ప సంతోషం గా శ్రీనివాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ ఎంపిటిసి కొమ్మూరి కృష్ణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్ కందా శ్రీనివాస్, జ్యోతుల సీతారాం బాబు, శివ,సఖినాల శివ ప్రత్తిపాడు జనసేన పార్టీ నాయకులు మేకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు సర్వేయర్ బదిలీతో రైతుల ఇక్కట్లు

- పెండింగ్ లో రీ సర్వే సవరణ దరఖాస్తులు
- సర్వేయర్ బదిలీ నిలిపివేయాలని రైతుల డిమాండ్

**గొల్లప్రోలు అక్టోబర్ 18 పెన్ పవర్ :** రీ సర్వేలో పొరబాట్లు సరిదిద్దే ప్రక్రియ వేగవంతమవుతున్న సమయంలో గొల్లప్రోలు సర్వేయర్ ను వేరే ప్రాంతానికి బదిలీ చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గొల్లప్రోలు పట్టణ పరిధిలోని భూములకు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన రీసర్వే లో భూముల విస్తీర్ణం లో హెచ్చు,తగ్గులు నమోదయ్యాయి. సెంటు భూమి నుండి కొన్ని ఎకరాల భూమి వరకు తప్పుగా నమోదు కావడంతో రైతులు గగ్గోలు పెట్టారు. తప్పుగా నమోదు అయిన భూమి విస్తీర్ణంతోనే పాస్ బుక్ లు సైతం మంజూరు చేశారు. మొదట్లో ఈ పాస్ బుక్ లు తాత్కాలికమేనని అప్పటి ప్రభుత్వం చెప్పినప్పటికీ రీ సర్వే పాస్ బుక్ లనే అధికారులు ప్రామాణికంగా తీసుకుంటున్నారు. దీనివల్ల రిజిస్ట్రేషన్లకు, పంట రుణాల మంజూరుకు ఇబ్బందులు తప్పడం లేదు. గొల్లప్రోలులో 90 శాతం మంది రైతుల భూమి విస్తీర్ణం తప్పుగా నమోదు కావడంతో రీ సర్వేలో తప్పుల సవరణకు దరఖాస్తు చేసుకుని గత సంవత్సర కాలంగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ రైతులు తిరుగుతూ పడిగాపులు కాసారు. ఈ నేపద్యంలో కూటమి ప్రభుత్వం రీ సర్వేను రద్దు చేస్తామని పాత రికార్డులనే ప్రామాణికంగా తీసుకుంటామని ప్రకటించడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం కూడా రీ సర్వే రికార్డులనే పరిగణలోకి తీసుకోవడంతో రైతుల పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. ఇటీవల సంభవించిన వరదలకు ప్రభుత్వం ప్రకటించిన పంట నష్టపరిహారం కూడా రీ సర్వేలో నమోదు చేసిన భూమి విస్తీర్ణం ఆధారంగానే మంజూరు చేశారు. దీంతో మరలా రైతులు రీ సర్వేలో తప్పుల సవరణకు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన తహసీల్దారు సత్యనారాయణ చొరవతో రైతులు దరఖాస్తు చేసుకున్నసబ్ డివిజన్, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతున్న పరిష్కారం అవుతున్నాయి. సర్వేయర్ గా పనిచేస్తున్న గీసాల వెంకటేష్ కు ఆయకట్టు భూములపై సమగ్రమైన అవగాహన ఉండడం, ఇప్పటికే క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించడంతో సబ్ డివిజన్ దరఖాస్తులు పరిష్కారం అవుతున్నాయి. రీ సర్వేలో అస్తవ్యస్తంగా మారిన భూముల రికార్డులు సర్వేయర్ ఒక కొలిక్కి తీసుకు వస్తున్న నేపథ్యంలో అకస్మాత్తుగా బదిలీ చేయడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. గొల్లప్రోలు పట్టణమే అయినప్పటికీ సర్వేయర్ లేకపోవడంతో చేబ్రోలు-2 సచివాలయానికి చెందిన వెంకటేష్ ను గొల్లప్రోలు ఇన్ ఛార్జ్ సర్వేయర్ గా నియమించి బాధ్యతలు అప్పగించారు. పెద్ద ఎత్తున దరఖాస్తులు పెండింగ్ లో ఉన్న సమయంలో భూములపై అవగాహన ఉన్న సర్వేయర్ ను బదిలీ చేసి కొత్త సర్వేయర్ ను నియమిస్తే రికార్డులో అవగాహన చేసుకోవడానికి చాలా సమయం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రీ సర్వేలో తప్పుల సవరణ దరఖాస్తులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత సర్వేయర్ ని కొనసాగించాలని పలువురు కోరుతున్నారు.

# "పలుకు" సంస్థకు టీవీసీ చారిటబుల్ ట్రస్టు రూ.51,116 విరాళం




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 18 :** మానవసేవయే మాధవ సేవ అని, మానవులకు సేవ చేసే స్థితిలో తాను ఉండడం ఆ దేవుడు తనకు ఇచ్చిన వరమని, కడియం మండలం బుర్రిలంక గ్రామానికి చెందిన ప్రముఖ నర్సరీ అధినేత, గుప్తదాత, టీవీసీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి అన్నారు. రాజమహేంద్రవరం స్వరాజ్ నగర్ లో గల సంకల్పం సర్వీస్ ఆర్గనైజేషన్ "పలుకు" సంస్థను శుక్రవారం ఉదయం ఆయన, తన కుటుంబంతో కలిసి సందర్శించారు. ఈ సంస్థలో ఉన్న మూగ చెవిటి విద్యార్థులను చూసి, చలించిన విష్ణు చక్రవర్తి రాజరాజేశ్వరి దంపతులు, "పలుకు" సంస్థకు 51,116 రూపాయలు టీవీసీ చారిటబుల్ ట్రస్ట్ తరపున విరాళం అందించారు. ఈ మేరకు చెక్కును "పలుకు" సంస్థ అధ్యక్షులు జివివి సత్యనారాయణకు అందజేసి, భవిష్యత్తులో కూడా సంస్థ కు తన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పలుకు సంస్థ ఫౌండర్ సత్యనారాయణ మాట్లాడుతూ తాడాల విష్ణు చక్రవర్తికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాడాల విష్ణు చక్రవర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నృత్య విభాగంలో గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని "భవన"

ప్రథమ స్థానం...




**అనపర్తి,పెన్ పవర్,అక్టోబర్18:** తూర్పుగోదావరి జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పాఠశాలలకు నిర్వహించిన వివిధ పోటీల్లో భాగంగా నృత్య విభాగంలో అనపర్తి గర్ల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థిని యన్. భువనప్రియ జిల్లాలో ప్రథమంగా నిలిచిందని ప్రధాన ఉపాధ్యాయిని కె.కల్యాణి తెలియజేశారు.

రాజమండ్రిలో జరిగిన వివిధ పోటీల్లో గర్ల్స్ హై స్కూల్ నుంచి వివిధ విభాగాలు పోటీల్లో పాల్గొన్నారన్నారు. అందులో విద్యా వైభవ్ విభాగంలో తొమ్మిదవ తరగతి విద్యార్థిని భువన ప్రియ ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం ప్రథమ స్థానం సాధించి జిల్లా ఉప విద్యా శాఖాధికారి నారాయణ మరియు జిల్లా అధికారుల చేతుల మీదగా సర్టిఫికెట్ అందుకున్నారు. తరువాత రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలలో ఈమె పాల్గొంటుందని తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొని ప్రథమంగా నిలిచిన భువనను మరియు వివిధ విభాగాల్లో పాల్గొని ప్రశంసలు పొందిన విద్యార్థినులను వారికి అన్ని విధాలుగా సహకరించిన ఉపాధ్యాయులు ఆర్. సరిత, ఎస్ సూర్యనారాయణ రెడ్డి, వై బి ఎస్ ఆచార్యులను ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ నల్లమిల్లి విజయలక్ష్మి మరియు ఎస్ ఎమ్ సి సభ్యులు అభినందించారు.

## గ్రామ పంచాయితీలలో శ్రమదానం



**వై రామవరం,పెన్ పవర్, అక్టోబర్ 18 :** మండలంలో ప్రతి గ్రామ పంచాయతీలో శుక్రవారము శ్రమదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు. ఫ్రైడే డ్రై డే ల్లో భాగంగా ప్రతి శుక్రవారంశ్రమదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం హౌసింగ్ డే నిర్వహించాలని తెలిపారు. ఉదయం 7 నుండి 9 గంటల వరకు శ్రమధాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## బ్యాడ్మింటన్ లో మొదటి స్థానం సాధించిన ఆర్ట్స్ కళాశాల మెన్ టీం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 18 :**ఈ నెల అక్టోబర్ 16 మరియు 17 తేదీల్లో భీమవరం డి.ఎన్.ఆర్. కళాశాలలో జరిగిన నన్నయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజియెట్ టోర్నమెంట్ మరియు యూనిర్శిటీ సెలక్షన్స్ బ్యాడ్మింటన్ లో రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలకు చెందిన మెన్ టీం మొదటి స్థానం సాధించిందని ప్రిన్సిపాల్ డా. రామచంద్ర ఆర్కె హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను, పట్టుదలను ప్రిన్సిపాల్ డా . రామచంద్ర ఆర్కె కొనియాడారు.
ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ విభాగ ఇంఛార్జి ఎం. ప్రసాద్, పి.డి.లు పి . వి. వి వెంకట లక్ష్మి, టి . విజయ్, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి ఆలయం వద్ద మహా అన్నదానం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 18:** స్థానిక మూడో వార్డులో దుర్గాదేవి ఆలయం వద్ద శరన్నవరాత్రులు ఘనంగా ముగిసిన సందర్భంగా శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెనుగొండ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఆలయం నిర్మించిన గత ఎనిమిది సంవత్సరాల నుండి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులే సాంకేతిక సారథులు





- ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, అక్టోబర్ 18:**విద్యార్థులే సాంకేతిక సారథులని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ లో టెక్రియా 2కె24 కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ పురోభివృద్ధిలో పరిశోధన, అభివృద్ధి పాత్ర ఎంతో కీలకమైనదని తెలిపారు. వినూత్న ఆలోచనలు అంకురించడానికి విద్యాలయాలు చక్కటి వేదికలని, విద్యార్థులు కొత్త కొత్త ఆలోచనలను పరిశోధనలుగా మలిచి దేశం గర్వించే అవిష్కరణల రూపకల్పనకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు అవకాశాలు కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు వేసే ప్రతి అడుగు వారి విజయానికి మెట్టుగా నిలవాలని వివరించారు. డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జిఆర్కే శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక భాదితులుగా కాకుండా సాంకేతిక యోధులుగా నిలిచి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పరిశోధనలు చేపట్టాలన్నారు. కొలువుల సాధనకు సాంకేతిక నైపుణ్యాలే కీలకమని తెలిపారు. విద్యారుల్లో దాగివున్న సృజనాత్మక ప్రతిభా పాటవాలను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఆకట్టుకున్న ఇస్రో మొబైల్ వాహనం......నిట్ ప్రాంగణంలోని గ్రంథాలయం వద్ద ఏర్పాటుచేసిన సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ఇస్రోకి చెందిన మొబైల్ వాహనాన్ని డీన్ లు డాక్టర్ టి.కురుమయ్య, డాక్టర్ జీబి వీరేష్ కుమార్ ప్రారంభించారు. సోలార్ శాటిలైట్ వెహికల్, జియో స్టేషనరీ శాటిలైట్ వెహికల్, రాకెట్, ఆర్యభట్ట శాటిలైట్, శాటిలైట్ డీప్ స్పేస్ యాంటీనా వంటి పరికరాల నమూనాలను ప్రదర్శించారు. కురుమయ్య, వీరేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేసామని తెలిపారు. విద్యార్థులు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం స్ఫూర్తితో రాకెట్, శాటిలైట్లలో ఉపయోగించే పరికరాల తయారిపై దృష్టిసారించాలని వివరించారు. గూడెం చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులు ఇస్రో మొబైల్ వాహనాన్ని తికించి రాకెట్ లు, శాటిలైట్లు అంతరిక్షంలోకి ఎలా వెళ్తాయి, ఎలా తిరుగుతాయి, ఆయా పరికరాల ప్రాధాన్యతను సిబ్బందిని అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రాత్రి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను మురిపించాయి.

అలరించిన కార్యక్రమాలు

నిట్ విద్యాసంస్థలోని క్లబ్ లు, అసోసియేషన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# కాకినాడలో అట్టహాసంగా ప్రారంభమైన 68వ అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు





- లాంచనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 18 :**నేటి నుంచి మూడు రోజుల పాటు జరిగే 68వ అంతర జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటున్న వివిధ జిల్లాల విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడంతో పాటు ఆత్మ విశ్వాసంతో పోటిలలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు.శుక్రవారం కాకినాడ పట్టణం రాజా ట్యాంకు వద్ద ఉన్న స్కేటింగ్ ఇండోర్ స్టేడియంలో పాఠశాల విద్యాశాఖ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 68వ అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీతో కలిసి ప్రారంభించారు.రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ ప్రారంభోత్సవం సందర్భంగా తొలుత జిల్లా కలెక్టర్ షణ్మోహన్ జాతీయ జెండాను, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్..ఆంధ్రప్రదేశ్ పాఠశాల క్రీడా సమాఖ్య జెండానుబీ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస రావు జిల్లా క్రీడా సమాఖ్య జెండాను
ఎగురువేసి,క్రీడాకారులందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే క్రీడా జ్యోతిని వెలిగించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ 68వ అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ అండర్ -11, 14, 17, 19 బాల బాలికలకు నిర్వహిస్తున్న ఈ స్కేటింగ్ పోటీలు నేటి నుంచి 20వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుగుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలకు సంబంధించి 13 జిల్లాల నుంచి సుమారుగా 400 మంది క్రీడాకారులు ఈ పోటిలలో పాల్గొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటున్న వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడంతో పాటు ప్రతి పోటిలోను ఆత్మ విశ్వాసంతో పాల్గొనాలని పట్టుదలతో విజయం సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందర్భంగా తెలిపారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో 68వ అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలు కాకినాడ పట్టణంలో నిర్వహించుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. అధునాతన సౌకర్యాలతో రూపొందించిన ఈ స్కేటింగ్ ఇండోర్ స్టేడియంలో రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో స్కేటింగ్ పోటీలు నిర్వహించేందుకు అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందన్నారు. వివిధ జిల్లాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి, మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు.కార్యక్రమంలో జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ట్రెజరర్ సీహెచ్.రమేష్, జిల్లా పిఈటి అసోసియేషన్ ప్రెసిడెంట్ రవి రాజు, జిల్లా క్రీడా సమాఖ్య సెక్రెటరీ, 68వ అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లంక జార్జి, ఇతర పీఈటీలు కె.నూకరాజు, జీ.రవి సుందర్ కౌర్,జీ.సుధాకర్, కె. పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో విస్తృత సేవలు





గవర్నర్ డాక్టర్ వెంకటేశ్వరరావు

**కాకినాడ, పెన్ పవర్ అక్టోబర్ 18 :** రోటరీ క్లబ్బుల ఆధ్వర్యంలో సమాజానికి అవసరమైన విస్తృత సేవా కార్యక్రమాల నిర్వహణకు శ్రీకారం చుట్టామని రోటరీ గవర్నర్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు (విజయనగరం) అన్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో
మదర్స్ మిల్క్ బ్యాంక్, మొబైల్ బర్నింగ్ యూనిట్, బాలికల విద్య ఉపాధి అవకాశాలపై శిక్షణ తో పాటు పోలియో నిర్మూలనకు విస్తృతంగా పనిచేయడం వంటి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన చెప్పారు.మన
అభివృద్ధి దేశాభివృద్ధి అనే నినాదంతో రోటరీ డిస్ట్రిక్ట్ పరిధిలో ఉన్న 86 రోటరీ క్లబ్బులచే వివిధ కార్యక్రమాలను నిర్వహించే విధంగా పలు ప్రాజెక్టులను రూపొందించామని ఆయన వివరించారు. ప్రతి క్లబ్బు శాశ్వత ప్రాజెక్టులను నిర్వహించడం ద్వారా సమాజానికి ఎంతో సేవ చేస్తున్న వారు అవుతారని అందులో భాగంగా రోటరీ గోల్డెన్ జూబ్లీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని రోటరీ గవర్న ర్ డాక్టర్ ఎంవెంకటేశ్వర్రావు అన్నారు. అధికారిక పర్యటనలో
భాగంగా రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్మనెంట్ సేవా ప్రాజెక్టులను శుక్రవారం ఉదయం ఆయన సందర్శించారు.ఇప్పటివరకు అంతర్జాతీయ రోటరీ ఆధ్వర్యంలో పోలియో నిర్మూలనకు 14 వేల కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందని గుర్తు చేశారు.ఇటీవల జరిగిన కొన్ని ప్రాంతాలలో తిరిగి పోలియో లక్షణాలకు గుర్తించడం జరిగిందని వాటి నిర్మూలన కూడా రోటరీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని చెప్పారు. దేశంలో 2.7 మిలియన్ పిల్లలకు పోలియో వ్యాక్సిన్ అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. తొలుత అచ్చంపేట గ్రామంలో నిర్వహిస్తున్న రోటరీ రక్షిత మంచినీటి పథకాన్ని ఆయన సందర్శించారు. అక్కడ ప్రజలతో కొద్దిసేపు మాట్లాడుతూ మంచినీటి సేవనంతోనే చాలా మట్టుకు రోగాల నుండి కాపాడుకోగలం అన్నారు.
అనంతరం రోటరీ వృద్ధాశ్రమాన్ని గవర్నర్ వెంకటేశ్వరరావు సందర్శించగా ఆయనకు వృద్ధాశ్రమ కమిటీ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జి.వి. కృష్ణ ప్రకాష్ స్వాగతం పలికారు.అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు.
వృద్ధాశ్రమ నిర్వహణ విషయాలను కార్యదర్శి ముంజులూరి విశ్వేశ్వరరావు వివరించారు. అనంతరం గవర్నర్ వృద్ధాశ్రమ భవనాన్ని,అందులో నివాసముంటున్న మహిళలను కలిసి మాట్లాడారు.తర్వాత ఏర్పాటైన సమావేశంలో
గవర్నర్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా మహిళలు వ్యాయామము చేయాలని సూచించారు. జి.వి కృష్ణ ప్రకాష్ మాట్లాడుతూ మహిళలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అదేవిధంగా సోలార్ సిస్టం కూడా ఏర్పాటు చేయాలన్న ఆలోచన తమకున్నదని ఈ రెండు ప్రాజెక్టులకు దాతలు తమ వంతు సహాయాన్ని ప్రకటించారని రోటరీ
డిస్ట్రిక్ట్ నుండి కూడా ఆర్థిక సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.రోటరీ గవర్నర్ వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ధనసాగర్ ప్రసాద్, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు ఎస్ శ్రీకాంత్,కార్యదర్శి డి శ్రీకాంత్, కోశాధికారి పి స్వరూప రాజ్, చెలికాని సూర్యారావు,వడ్డాది ఆదిత్య,చోడిశెట్టిపద్దరాజు, సత్తి రవి రెడ్డి, ఉషారాణి, పద్మజావాణి, చార్మిల వర్మ, సుబ్రహ్మణ్యేశ్వర రావు, డాక్టర్ ఎస్ వి ఎస్ రావు, డాక్టర్ టీవీ బాలకృష్ణ,నెక్కంటి శ్రీనివాస్, కోటగిరి నాని, డి.సాయి కృష్ణ, డాక్టర్ వైవి పరశురామ్, బుచ్చిరెడ్డి, బళ్ళ సత్యపాల్ తో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలలో నమోదు పొందేలా చూడాలి

- కలెక్టర్ షాన్ మోహన్
- జన సురక్ష గోడపత్రిక ఆవిష్కరణ



**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 18 :**జిల్లాలో రానున్న మూడు నెలల పాటు గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న జన సురక్ష కార్యక్రమాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ అత్యంత ప్రయోజన దాయకమైన కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలలో నమోదు పొందేలా చూడాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ బ్యాంకర్లు, జిల్లా అధికారులను కోరారు.శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం వివరాల గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచన మేరకు కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకాలపై ఈ నెల 15వ తేదీ నుండి 2025 జనవరి 15వ తేదీ వరకూ జన సురక్ష పేరిట అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజలకు అవగాహన, నమోదు కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని బ్యాంకులు, జిల్లా అధికారులను కోరారు. దేశ ప్రజలకు జీవిత భీమా భద్రత కల్పిస్తూ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతీ భీమా యోజన ను, ప్రమాధ భీమా భద్రత కల్పిస్తూ ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన పథకాలను ప్రధాన మంత్రి 2015 లో ప్రారంభించారని, ఏడాదికి కేవలం 436 రూపాయల ప్రీమియంతో జీవిత భీమా, 20 రూపాయల ప్రీమియంతో ప్రమాద భీమాల క్రింద 2 లక్షల ఇన్సూరెన్స్ కవర్ ను నమోదు చేసుకున్న వారికి ఈ పథకాలు అందిస్తున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకూ జీవన్ జ్యోతి భీమా యోజనలో 9 కోట్ల 29 లక్షల మంది, సురక్షా భీమా యోజనలో 32 కోట్ల 7 లక్షల మంది నమోదు పొందారని, అత్యంత ప్రయోజన దాయకమైన ఈ పథకాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రజలు మరింత ఎక్కువ సంఖ్యలో చేరి లబ్ది పొందేలా ప్రజా అవగాహన, చైతన్యం పెంపొందించేందుకు రానున్న 3 నెలల పాటు జన సురక్ష కార్యక్రమాలను గ్రామ స్థాయిలో ముమ్మరంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమాల ద్వారా దేశంలో 2024-25 సంవత్సరానికి జీవన్ జ్యోతీ భీమా పథకంలో మరో 13 కోట్ల 9 లక్షల మందిని, సురక్షా బీమా పథకంలో మరో 37 కోట్ల 70 లక్షల మందిని నమోదు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా చేపట్టిందని తెలిపారు.ఇందుకు అనుగుణంగా కాకినాడ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయితీలలో రానున్న మూడు నెలల పాటు జన సురక్షా కార్యక్రమాలను ఉద్యమ స్థాయిలో నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ భీమా పథకాలలో నమోదు పొందేలా చైతన్య పరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలోని అన్ని బ్యాంకులు, గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్ శాఖలతో పాటు గ్రామస్థాయిలో సేవా వ్యవస్థ కలిగిన వ్యవసాయ, పశుసంవర్ధన, మత్స్య తదితర అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు,గ్రామ సర్పంచ్ లు,వార్డు మెంబర్లు,గ్రామ పంచాయతీ, గ్రామ సచివాలయ సిబ్బంది, బ్యాంక్ కరస్పాండెంట్ లు, పోస్టల్ సిబ్బంది చురుకుగా పాల్గొని జన సురక్ష కార్యక్రమాలను జిల్లాలో విజయవంతం చేయాలని ఆయన కోరారు.జిల్లా లీడ్ బ్యాంక్ భాగస్వాములు అందరినీ సమన్వయ పరుస్తూ ఈ కార్యక్రమాలను ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలని,ప్రతి శుక్రవారం స్పెషల్ కాంపేయిన్ శిభిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

జన సురక్ష కార్యక్రమాలను ప్రభావవంతంగా, ఉత్తమ రీతిలో నిర్వహించే జిల్లాలు, బ్యాంకులకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ రివార్డు లను అందిస్తుందని, కాకినాడ జిల్లా ఈ రివార్డులు అందుకునేలా బ్యాంకర్లు, అధికారులు అంకిత భావనతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ భావన , ఎల్డీఎం ప్రసాద్, హౌసింగ్ పీడీ ఎన్ వి వి సత్యనారాయణ, జిల్లా పరిషత్ సీఈవో తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన వర్క్ షాప్







**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 18 :**సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, తెలిసి తెలియక కొంతమంది సైబర్ నేరాలకు గురవుతున్నారని మరికొందరు అత్యాశకు పోయి సైబర్ నేరాల ఉచ్చులో చిక్కుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావు మరియు సిఐడి ఏడిజిపి రవిశంకర్ అయ్యన్నార్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ను సీఐడి సైబర్ క్రైమ్స్ ఎస్పి కృష్ణ ప్రసన్న నేతృత్వంలో రాజమండ్రి సీఐడి రీజనల్ ఆఫీస్ అడిషనల్ ఎస్పీ ఆస్మా ఫర్హీన్ మరియు సిబ్బంది సైబర్ క్రైమ్స్ పై అవగాహన వర్క్ షాప్ ను రాజమండ్రి లోని గైట్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి రాజమండ్రి సీఐడి సిబ్బంది మరియు మంగళగిరి సీఐడి కార్యాలయం నుండి వచ్చిన సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ డి. రాంబాబు, మహిళా ఎస్సైలు ఎల్. రాజవర్ష మరియు రచన లు సైబర్ క్రైమ్స్ జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సైబర్ క్రైమ్స్ జరిగితే నివారించడం మరియు బాధితులు ఏ విధంగా స్పందించాలి అనే అంశాలపై విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా, సైబర్ క్రైమ్ లో డబ్బులు పోగొట్టుకున్నవారు సత్వరమే 1930 హెల్ప్ లైన్ కు కాల్ చేయడం, లేదా ఎం సి ఆర్ పి పోర్టల్, https://cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయవచ్చని అవగాహన కల్పించారు.

సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ డి. రాంబాబు మాట్లాడుతూ ఆన్లైన్ జాబ్ మోసాలు, టాస్క్ బేస్డ్ ఫ్రాడ్ లు మరియు డిజిటల్ అరెస్టులు ఎలా జరుగుతున్నాయో వివరించారు. రాజమండ్రి సీఐడి సిబ్బంది "డిజిటల్ అరెస్ట్" స్క్రిప్ట్ ను నాటక రూపంలో ప్రదర్శించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. అడిషనల్ ఎస్పీ ఆస్మా పర్వీన్ మహిళలు మరియు విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వ్యక్తిగత ఫోటోలు అప్లోడ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల కొంతమంది విద్యార్థులు ఆన్లైనులో పార్ట్ టైం జాబ్స్ సెర్చ్ చేసి, మోసపోయిన సంఘటనలు కూడా వెలుగు చూస్తున్నాయన్నారు.

అదే విధంగా బ్యాంకు కస్టమర్ సర్వీసు రిప్రజెంటేటివ్ గా పరిచయం చేసుకొంటూ కొంతమంది సైబరు మోసగాళ్ళు క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతున్నట్లు, అందుకుగాను కేవైసీ వివరాలు తెలపాలని నమ్మించి, వారి అకౌంటులోని నగదును విత్ డ్రా చేసేస్తారన్నారు. ఇటువంటి వాటికి దూరంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులు సూచించారు.

సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి పథకాల ద్వారా త్వరగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఫ్రాడ్ ఇన్వెస్ట్‌మెంట్లు చేస్తున్నారని తెలియజేసారు. రియల్ ఇంటర్వ్యూల పేరుతో ఉద్యోగ మోసాలు జరుగుతున్నాయన్నారు. ఎలాంటి సందేహాలు వచ్చినా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చిన ఫోన్ కాల్స్ కానీ మరియు మెసేజ్లకు కానీ స్పందించవద్దని సూచనలు చేశారు. మీ యొక్క బ్యాంక్ అకౌంట్ వివరాలు కానీ, ఆధార్, పాన్ వివరాలు కానీ, ఏటీఎం నెంబర్ వివరాలు లేదా పిన్ వివరాలు గాని, ఓటిపి వివరాలు కానీ అపరిచిత వ్యక్తులతో పంచుకోవద్దన్నారు. నేరం ఎలా జరిగిందనే అంశాన్ని రిపోర్టులో పూర్తిగా నమోదు చేయాలి అని అడిషనల్ ఎస్పీ సిఐడి ఫర్హీన్ తెలిపారు.

## వినూత్న రీతిలో ఎమ్మెల్యే నెహ్రూకు శుభాకాంక్షలు తెలిపిన జాస్తి వసంత్



**వెయ్యి పుస్తకాలు, పెన్నులు బహుకరణ**

**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, అక్టోబర్ 18 :** శుక్రవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా గండేపల్లి మండల టిడిపి యువ నాయకుడు, మురారి ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఎమ్మెల్యే నెహ్రూకు వినూత్న రీతిలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే నెహ్రూ తన పుట్టినరోజు సందర్భంగా బొకేలు, పూలదండలు తీసుకురావద్దని ముందు రోజు అభిమానులను కోరారు. దీంతో జాస్తి వసంత్ వెయ్యి పుస్తకాలు, పెన్నులు ఎమ్మెల్యే నెహ్రూకు బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పుస్తకాలు, పెన్నులు విద్యార్థులకు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ వసంత్ ను అభినందించారు.

## ప్లాస్టిక్ ను నిషేధించేలా చర్యలు తీసుకోవాలి : భీమవరం మున్సిపల్ కమిషనర్



**పెనుమంట్ర, పెన్ పవర్, అక్టోబర్ 18:** ప్లాస్టిక్ ను నిషేధించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక మున్సిపల్ సిబ్బందిని కమిషనర్ రామచంద్రా రెడ్డి ఆదేశించారు.

భీమవరం పట్టణ పరిధిలో 28వ వార్డును ఆయన శుక్రవారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన వార్డు సచివాలయ సిబ్బందితో మాట్లాడతూ వార్డులలో సేకరించే చెత్తను విడివిడిగా వాహనాలకు అందించాలని తెలిపారు. వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలలో ఎప్పటికప్పుడు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్, పారిశుధ్య సిబ్బందికి తగు సూచనలు జారీ చేసారు. వార్డులలో గల ఖాళీ స్థలముల యాజమానులకు నోటీసు లు జారీ చేసి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని పారిశుధ్య సిబ్బందికి తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించేల నోటీసులు జారీ చేసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈయన వెంట మునిసిపల్ సిబ్బంది మరియు వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రిపబ్లిక్ డే పరేడ్ కి ఎంపికైన ఎస్ అజయ్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 18 :**ప్రభుత్వ కళాశాల రాజమండ్రి నందు (%చీూ%)ఎన్ఎస్ఎస్ విభాగం నుండి ఆదికవి నన్నయ యూనివర్సిటీ కండక్ట్ చేసిన ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ కి ఫైనల్ ఇయర్ జే.ఎం.సి.పి.పి.ఎస్.వై (%జీవీజూూౌ%) చదువుతున్న ఏస్ అజయ్ నాయుడు ఎంపిక అయినందుకు ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్ కె అభినందనలు తెలిపారు. మొట్ట మొదటి సారిగా ఎన్ఎస్ఎస్ (%చీూ%) తరుపున (%=ఞ%) లో పార్టిసిపేట్ చేస్తున్నందుకు ఎన్ ఎస్ ఎస్ పి ఓ ( %చీూ ౢూ% ) డాక్టర్ బి మల్లిఖార్జున, డాక్టర్ మురళీ కృష్ణ, డాక్టర్ భవాని, కె. సు భాషిణి విద్యార్థిని అభినందించారు.

## ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ సరిత.



**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 18**: స్థానిక నగర పంచాయతీ పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రులను డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి సరిత శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏలేశ్వరం నగరపంచాయతీ నందు పి.సి.పి.ఎన్.డి. యాక్టు ప్రకారం నిరంతర నిఘా పర్యవేక్షణ లో వైద్యాధికారులు పలు ఆసుపత్రిలలో తనిఖీలు చేపట్టారు అన్నారు. దీనిలో భాగంగా స్థానిక ప్రైవేట్ ఆసుపత్రి అమ్మ హాస్పిటల్ ను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో గల స్కానింగ్ మెషిన్, రికార్డు లను క్షుణ్ణంగా పరిశీలించి, ఆన్లైన్ లో అప్లోడ్ చేసే ఫారం ఎఫ్ కు సంబంధి%శీ%చి సిబ్బంది కి తగు సూచనలు జారీచేశారు. ఈ నేపథ్యంలో అమ్మ హాస్పిటల్ యాజమాన్యం యాడింగ్ అఫ్ మెషిన్ కి అప్లై చెయ్యడం జరిగిందన్నారు. ఈ ప్రొపోజల్ ని డివిజన్ లెవెల్ , డిస్ట్రిక్ట్ లెవెల్ మీటింగ్ లో అప్రూవల్ అయ్యాక సదరు యాజమాన్యం కి మెషిన్ యాడింగ్ కు సంబంధి%శీ%చిన పత్రాలు ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ పి సరిత తెలిపారు.జె అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని ప్రతి ప్రైవేటు ఆసుపత్రిలో ప్రభుత్వం నిఘా ఉంటుందని అన్నారు.

## మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన



**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 18 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## డిబేట్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, అక్టోబర్ 18 :** డిబేట్ పోటీల్లో సామర్లకోట పట్టణంలోని స్థానిక అయోధ్యరామపురంలో గల మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ తెలిపారు. కాకినాడ ఏపీఎస్పీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఎంఓ ఎం. రామారెడ్డి ఆధ్వర్యంలో హెచ్ఎం కె.గాయిత్రి అధ్యక్షతన జిల్లాస్థాయిలో పిఎంశ్రీ పాఠశాలలకు వ్యాసరచన , డిబేట్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. వన్ ఇండియా వన్ నేషన్ అనే అంశంపై నిర్వహించిన డిబేట్ లో తమ పాఠశాల విద్యార్దులు వి.వి.డి.చాందిని, టి. హరిణి సాయిలక్ష్మి విశేష ప్రతిభ కనబరచి ప్రథమ స్థానం సాధించినట్లు ఏఎంఓ ప్రకటించారు. అలాగే ద్వితీయ స్థానాన్ని ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఏలేశ్వరం విద్యార్దులు, తృతీయ స్థానాన్ని ఏపిఎస్పీ జెడ్పీ హైస్కూల్ కాకినాడ విద్యార్దులు సాధించినట్లు రామారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కాకినాడ డివిజన్ ఉప విద్యాశాఖాధికారి కె.వి.వి. సత్యనారాయణ, ఎంఇవోలు వై.వి. శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య, మున్సిపల్ కమీషనర్ శ్రీవిద్య, పాఠశాల చైర్మన్ అక్కిన చక్రధర్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# నేటి నుంచి రీ సర్వే గ్రామ సభలు

**కాజులూరు,పెన్‌పవర్,అక్టోబర్18:**భూ రీసర్వే గ్రామ సభలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి.మండల పరిధిలోని జగన్నాధగిరి గ్రామంలో భూ సర్వే తప్పులు దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టనున్నట్లు తహశీల్దార్ ఎల్.శివకుమార్ మీడియాకు తెలిపారు.గ్రామాల్లో భూములకు సంబంధించి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం పొందేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలు రైతులకు ఎంతో దోహద పడుతాయన్నారు.గ్రామసభలకు సంబంధించి గ్రామాల వారిగా రెవెన్యూ అధికారులు షెడ్యూల్ విడుదల చేశారు.ఈ నెల 19 నుంచి నవంబర్ 19 వరకు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నారు.ఈ గ్రామ సభలకు సంబంధించి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేయడం జరిగింది.ఈ బృందానికి టీం లీడర్‌గా తహశీల్దార్ వ్యవహరిస్తారు.టీం సభ్యులుగా మండల సర్వేయర్, మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ పి.వేగేశ్వరరావు,గ్రామ రెవెన్యూ అధికారి జగన్నాధగిరి ఎం.ఇ.వి.వి. సత్యనారాయణ,గ్రామ సర్వేయర్ జగన్నాధగిరి,రిజిస్ట్రేషన్ అధికారి, జూనియర్ సహాయకులు గ్రామ సభలో పాల్గొంటారు.ఆయా గ్రామాలకు సంబంధించి ఆయా అధికారులకు దరఖాస్తులు అందజేయాల్సి ఉంటుంది.ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు గ్రామ సభ కొనసాగనుంది.ఈ నెల వరుస తేదీలవారీగా 22 వతేదీ తర్లంపూడి,23 మతుకుమిల్లి,24 బంధనపూడి,25 ఆర్యవటం,26 గొల్లపాలెం,29 శలపాక,30 మంజేరు,నవంబర్ 2వతేదీ శీల,5 కాజులూరు, 6చేదువాడ,7 అయితపూడి, 8తనుమళ్ల,12 పెనుమళ్ళ,13 అంద్రంగి, 14 కుయ్యేరు,15 దుగ్గుదూరు,16 ఉప్పుమిల్లి, నవంబర్ 19వ తేదీ చివరి రోజు పల్లిపాలెం సచివాలయం -1వద్ద గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు వెల్లడించారు.కావున పూర్తి వివరాలకు మీ గ్రామంలోని వీఆర్వో,గ్రామ సర్వేయర్,లను సంప్రదించగలరు.

# ఎమ్మెల్యే నెహ్రూకు వెండి కిరీటం, దండ బహుకరించిన తుమ్మలపల్లి



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 18:**శుక్రవారం జగ్గంపేట నియోజకవర్గ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ జన్మదినం సందర్భంగా జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ జనసేన పార్టీ నాయకులు, అనుచరులు, కార్యకర్తలతో కలిసి వెళ్లి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా తుమ్మలపల్లి రమేష్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా వెండి కిరీటం, వెండి దండ బహుకరించి శాలువాతో నెహ్రూను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం బాలు, మేడిబోయిన శ్రీను, నల్లల శివ, ఎల్లపు దొరబాబు, మాదారపు వీరబాబు, ఉలిసి ఐరాజు, మరిసే రామకృష్ణ, గంధం ప్రభాకర్, కుంచే కోటి, కర్ణాకుల సూరిబాబు, కాయల మణికంఠ, పాలెం బాబీ, గోకేడ ప్రసాద్, జట్లభద్రం పాల్గొన్నారు

# పోస్టర్స్, బేనర్లు, సైన్ బోర్డ్స్ అతికించుట/ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవు: కమిషనర్ రామచంద్రారెడ్డి

**పెనుమంట్ర, పెన్ పవర్, అక్టోబర్ 18:**భీమవరం పట్టణ పరిధిలో గల పబ్లిక్ ప్రదేశములలో ఎలెక్ట్రికల్ పోల్స్, టెలిఫోన్ పోల్స్, డివైడెర్లు, ప్రభుత్వ ప్రహరీ గోడలు, రైల్ ఓవర్ బ్రిడ్జ్ ప్రదేశములలో ఎటువంటి పోస్టర్స్, బేనర్లు మరియు సైన్ బోర్డ్స్, మొదలైనవి అతికించుట/ఏర్పాటు నిషేధించడం అయినదని భీమవరం పురపాలక సంఘం శుక్రవారం తెలిపింది. ఈ నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు. అంతే కాకుండా అపరాధ రుసుము రూ.2.00 లక్షలు వరకు వసూలు చేయుటయే కాక మరియు సంబందిత వారిపై కేసులు నమోదు చేయుటకు పోలీసు డిపార్ట్మెంట్ వారికి సిఫార్సు చేయబడునని తెలిపింది. ఇందుమూలముగా తెలియజేయడమైనది. పట్టణ పరిధిలో ఎటువంటి ఫ్లెక్సీలు, బేనర్లు ప్రదర్శించినట్లయితే పురపాలక సంఘ అనుమతి పొందవలసినదిగా కోరడమైనదని తెలిపారు.

# ఎమ్మెల్యే నెహ్రూకు శుభాకాంక్షలు తెలిపిన గండేపల్లి నాయకులు, అధికారులు





**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, అక్టోబర్ 18:** శుక్రవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేట లోని జే.వి.ఆర్ థియేటర్ వద్ద వేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు శుభాకాంక్షలు తెలపడానికి వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. దీనిలో భాగంగా గండేపల్లి మండలం నుంచి టిడిపి గండేపల్లి మండల అధ్యక్షుడు పోతుల మోహన్ రావు, టిడిపి కాకినాడ జిల్లా ఉపాధ్యక్షుడు కోర్పు సాయి తేజ, పరిమిబాబు, కందుల చిట్టిబాబు, కుంచె రాజా, ఎంపీడీవో నాతి బుజ్జి, వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ అధినేత మండవిల్లి వెంకటేశ్వరరావు, సుబ్బారావు, శ్రీ వీరాంజనేయ ఫిలిమ్స్ అధినేత కొత్త చిన వీరభద్రరావు(శివ), బూర్లు సాయి, వెలమాటి కాశీ, పెనుమర్తి భాస్కరరావు, దొమ్మ శ్రీను, దాపర్తి సీతారామయ్య తదితరులు ఎమ్మెల్యే నెహ్రూకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు.

# వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



● కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ అక్టోబర్ 18 :** వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద సమావేశం మందిరంలో అడల్ట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అండర్‌స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ 'ఉల్లాస్ 'పథకం పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి కన్వర్జేన్స్ సమావేశం జరిగింది.


ఈ సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ నిరక్షరాస్యులైన వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం లో భాగంగా ఉల్లాస్ పథకాన్ని రూపొందించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.దేశంలో100%అక్షరాస్యతను సాధించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తున్నాయని తెలిపారు. 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసు ఉండి చదువు ఆపేసిన లేదా చదువుకొని పెద్దలను గుర్తించి అక్షరాస్యతను అందించి వారికి ప్రాథమిక విద్య, డిజిటల్ విద్య, మరియు ఆర్థిక విద్యను వాలంటీర్ టీచర్ ద్వారా అందించడమే ఉల్లాస్ పథక లక్ష్యమని తెలిపారు.ఇందులో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలోని నిరక్షరాస్యులను గుర్తించడానికి రాష్ట్రవ్యాప్తంగా 4.15 లక్షల మందిని లక్ష్యంగా పెట్టుకోగా జిల్లాలోని పది మండలాలలో 6,806 మంది నిరక్షరాస్యులను గుర్తించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్వాడి ఆయాలు, హెల్పర్స్, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే నైట్ వాచ్ మన్ లు,తదితరులపై దృష్టి సాధించాలని అధికారులకు సూచించారు.ఈనెల 24 వరకు డిఆర్డిఏ క్లస్టర్ కోఆర్డినేటర్, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో నిరక్షరాస్యుల సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. డి ఆర్ డి ఏ, జిల్లా విద్యాశాఖ, ఐసిడిఎస్, గ్రామీణ వార్డు సచివాలయ సిబ్బంది, సమన్వయ సహకారంతో పనిచేయాలని సూచించారు.ఈ పథకం ద్వారా గుర్తించబడిన నిరక్షరాస్యులను వచ్చేనెల నవంబర్ 5వ తేదీ నుంచి మార్చి 15వ తేదీ వరకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు, ప్రాథమిక విద్య,నిరంతర విద్య వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేకంగా ఆర్థిక,డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యతకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.శిక్షణా తరగతులు ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాలు కమ్యూనిటీ కేంద్రాలలో ఆరు నెలల పాటు సాయంత్రం వేళల్లో నిర్వహించబడతాయని తెలిపారు.

శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న వారికి వచ్చే సంవత్సరం మార్చి నెలలో అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ద్వారా సర్టిఫికెట్స్ లు అందజేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమం కోసం ఈ నెల 25వ తేదీన జరగనున్న స్టేట్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు సెర్ప్ నుంచి ఇద్దరు రిసోర్స్ పర్సన్స్ ఎంపిక చేస్తామన్నారు. అలాగే విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు, క్లస్టర్ కోఆర్డినేటర్లకు, సెర్ప్ సూపర్వైజర్లకు, ఏపిఎంలకు అక్టోబర్ 29వ తేదీన జిల్లా స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను, నవంబర్ రెండో తేదీన మండల స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తామని తెలిపారు.

ఈ పథకానికి సంబంధించి జిల్లా స్థాయి కమిటీలో చైర్మన్ గా జిల్లా కలెక్టర్ వ్యవహరించనున్నారని, మెంబర్ కన్వీనర్ గా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, సభ్యులుగా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఉమెన్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్,డిపిఒ, డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డి పి ఆర్ ఓ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ నోడల్ అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. అలాగే మండల స్థాయిలో కూడా ఎంపీడీవో చైర్మన్ గా, ఇతర సభ్యులు ఉంటారని పేర్కొన్నారు ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ భావన, అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి పి. పోసయ్య, డిఆర్డిఏ పి డి శ్రీరమణి, డీఈఓ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి , రవికుమార్,సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. నాగార్జున, ఐసిడిఎస్ పి డి కె.ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుక కు తరలి వెళ్లిన నాయకులు.







**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 18:** పార్టీలకు అతీతంగా జ్యోతల నెహ్రూ పుట్టినరోజు వేడుకకు

ఏలేశ్వరం మండలం నుండి పలువురు నాయకులు శుక్రవారం తరలి వెళ్లారు. మెట్ట ప్రాంతంలో బలమైన నాయకుడిగా పేరున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు టిడిపికి చెందిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) లు జ్యోతుల నెహ్రూ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ప్రత్తిపాడు జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు లు లతో పాటు మండలంలో ఎన్ డి ఏ కూటమి శ్రేణులు, పార్టీలకతీతంగా నెహ్రూ అభిమానులు ఏలేశ్వరం నుంచి భారీ ఎత్తున తరలి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.

# అవినీతిని నిలదీయండి



ఎమ్మెల్యే బొలిశెట్టి పిలుపు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, శుక్రవారం18:**అభివృద్ధి విషయంలో ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి సహకరించాలని, ఏ స్థాయిలో అవినీతి జరిగినా ప్రజలు నిలదీయాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ఆరుళ్ల, పడమర విప్పర్రు గ్రామాల్లో పల్లె పండుగ నిర్వహించారు.విప్పరు గ్రామాన్ని తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో ముందు వరుసలో నిలబెడతానని హామీ ఎమ్మెల్యే ఇచ్చారు. గ్రామంలో గ్రూపు తగాదాలతో అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దని ఆయన కోరారు. తాడేపల్లి గూడెం నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామని అవసరమైతే ప్రజా సహకారంతో అభివృద్ధి చేసేందుకు తన సొంత నిధులు కూడా వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. సమస్యలుంటే గ్రామంలోనే పరిష్కరించుకోవాలి తప్ప, పై స్థాయి వరకు తీసుకెళ్లడం ద్వారా గ్రామాల అభివృద్ధిపై ప్రభావం చూపుతుందని పెద్ద తరహాలా వ్యవహరించాలని కోరారు. విప్పర్రు రోడ్డును త్వరితగతిన పూర్తి చేసేందుకు 40 లక్షల వ్యయంతో ఆర్ఎంపీ అధికారులకు వెంటనే పని పూర్తి అయ్యేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎప్పటి నుంచో గణపవరం రహదారిని కూడా నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని రోడ్డు నాణ్యత విషయంలో ప్రజలు బాధ్యత తీసుకొని నాణ్యతాపరమైన లోపాలు లేకుండా పనులు జరిగేందుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హైమావతి, నాగమణి,పసల అచ్యుతం,పుల్లా బాబీ,గంటా సుబ్రమణ్యం, పసుపులేటి అమ్మిరాజు, కొడవటిగంట్టి వెంకట నరసింహాచార్యులు, పాలూరు వెంకటేశ్వరరావు అధికారులు పాల్గొన్నారు.

# నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం రాష్ట్రస్థాయి పర్యవేక్షణ.





**కాట్రేనికోన, పెన్ పవర్, అక్టోబర్ 18:** ఈరోజు కాట్రేనికోనమండలం నందు నేషనల్ లెవెల్ మానిటరింగ్. టీం వారు ఉదయం. బంటుమిల్లి గ్రామం మరియు చెయ్యరు గ్రామపంచాయతీ నందు తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీ నందు ఆయా శాఖల రికార్డ్స్ పనితీరును . గ్రామంలో ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వ స్కీమ్ సంబంధించి వాటిపై క్షుణంగా పరిశీలించి కేంద్రానికి ఒక నివేదికను సమర్పించుటకు ఇందులో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, పంచాయతీరాజ్, వెలుగు మొదలగు శాఖల వారీగా సమీక్షలు నిర్వహించారు అదేవిధంగా క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో అమలాపురం ఏపీ డి. డి రాంబాబు, రామచంద్రపురం ఏపీ డి. కే సత్యనారాయణ, జి కవిత,ఎంపీడీవో. వెంకటాచలం, ఈసీ. వీరబాబు, మండల ఇంజనీర్ ఫకీర్, టీం సభ్యులు సాల్మన్ మరియు తిలక్ పాల్గొన్నారు

# బాల్య వివాహాలుపై అవగాహన విస్తృతం చేయాలి: సుజాత రాణి






● ఐసిడిఎస్ వైద్యారోగ్య శాఖ సంయుక్త సమావేశం

**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -18:**బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా చర్యలను విస్తృతపరచాలని జిల్లా స్త్రీ, సంక్షేమ శాఖ అధికారి బి.సుజాతరాణి అన్నారు.శుక్రవారం భీమవరం ఐఎంఏ హాల్లో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, డి అండ్ హెచ్ ఓ డా డి.మహేశ్వర రావు సంయుక్త సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాలు, హైరిక్స్ ప్రెగ్నెన్సీ, ఎనీమియా, మాతా శిశు మరణాలు తదితర అంశాలపై మెడికల్ అధికారులు, సిడిపిఓలు, సూపర్వైజర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి. సుజాత రాణి మాట్లాడుతూ విద్యార్థినులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీనెం. 1098 ను మరింత విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించాలన్నారు.బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్క పౌరుడు చైతన్యవంతులు కావాలని దానికనుగుణంగా ప్రతి పబ్లిక్ ప్రదేశాల్లో కూడా 1098 నెంబర్ ను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మిషన్ వాత్సల్య ద్వారా 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఆదరణ, సంరక్షణ అవసరమైన బాలలందరికీ రక్షణ కల్పిస్తున్నదని అటువంటి బాలలందరూ కూడా మంచి ఉజ్వలమైన భవిష్యత్తును అందిపుచ్చుకోవాలన్నారు. గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్షలు చేసి వెల్లడించకూడదన్నారు. సమాజంలో స్త్రీ, పురుషలు సమాన హక్కులను కలిగి ఉన్నారని, స్త్రీలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, స్త్రీ పురుష బేధం అనేది ఉండకూడదని తెలిపారు.డిఎంహెచ్ఓ డాక్టర్ డి.మహేశ్వరరావు మాట్లాడుతూ హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను, రక్తహీనత కలిగిన గర్భవతులను గుర్తించి సరైన పోషకాహారం అందేలా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి కేసులను క్షుణ్ణంగా పరిశీలించి వీటి వలన కలిగే అనర్థాలను అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం కన్వర్జెన్సీ సమావేశాలను పీహెచ్సీలు నిర్వహించాలన్నారు. రక్తహీనత కలిగిన వారికి టాబ్లెట్, ఇంజక్షన్, రక్త మార్పిడి ఏది అవసరమైతే అది చేయవలసి ఉంటుందని సూచించారు. అంగన్వాడీ సెంటర్లలో బరువు తక్కువ, ఎదుగుదల లోపం ఉన్న బాలలను గుర్తించి మెడికల్ అధికారి వెళ్లి సరైన అందించాలని, అప్పటికి మార్పు లేనప్పుడు సిహెచ్సిలో ఫాలోఅప్ చేసి పీడియాటిషన్ చూపించి వైద్యం చేయించి ఇంప్రూవ్ చేయాలని సూచించారు.మాతా శిశు, మరణాలు ఎట్టి పరిస్థితుల్లో జరగడానికి వీల్లేదని, గర్భం దాల్చిన రెండు వారాలకే రిజిస్ట్రేషన్ చేసి తరచూ ఆరోగ్య పరిస్థితులను తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. పిహెచ్సిలో పనిచేసే వైద్యులు బయోమెట్రిక్ ను తప్పక వేయాలని ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు సంబంధిత హాస్పిటల్ నందు విధులు నిర్వహించాల్సిందే అని ఆదేశించారు. ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం నూరు శాతం జరిగేలా కృషి చేయాలన్నారు.గర్భం దాల్చిన మహిళల ఆబా రిజిస్ట్రేషన్ చెసి ఐడీ నెంబర్లను క్రియేట్ చేసి వారి డేటాను పొందుపరచాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భవతులకు అందించే పౌష్టిక ఆహారాన్ని వారు మాత్రమే తీసుకునేలా ఆశా, ఏఎన్ఎం లు ప్రోత్సహించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా ఇమ్యూనికేషన్ అధికారిని డా. సుధా లక్ష్మి, బాలల సంరక్షణ అధికారి రాజేష్, జిల్లాలోని మెడికల్ అధికారులు, సిడిపిఓలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య శాఖ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పల్లె పండుగ వారోత్సవాలు





**కాజులూరు,పెన్‌పవర్,అక్టోబర్18:**మండల పరిధిలోని తిప్పరాజుపాలెం,తణుకువాడ గ్రామాల్లో పల్లెండుగ వారోత్సవాలు నిర్వహించారు.శుక్రవారం తణుకువాడ గ్రామ సర్పంచ్ నరాల సుబ్బరాజు ,కూటమి నాయకులు,ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో ఆయన మూడు సీసీ రోడ్లకు సంబంధించి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు.అలాగే తిప్పరాజుపాలెం గ్రామ సర్పంచ్ యాళ్ల మాణిక్యాంబ,యాళ్ల వరప్రసాద్,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా శ్రీరాంనగర్ కాలనీకి సంబంధించి 200 అడుగులు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.11 లక్షలు మంజూరు కావడంతో త్వరితగతిన పనులు పూర్తిచేసేందుకు ఆమె శంకుస్థాపన చేశారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సీహెచ్ సూర్యప్రకశరావు,తిప్పరాజుపాలెం గేడ్-5 సెక్రెటరీ జహంగీర్,పాలకవర్గం సభ్యులు, కూటమినాయకులు, సచివాలయం సిబ్బంది,అలాగే తణుకువాడ గ్రామ సర్పంచ్ సుబ్బరాజుతోపాటు,టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు పితాని సూరసేన,వల్లు అర్జనరావు, పితాని శంకర్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ పెద్దిరెడ్డి నాగేశ్వరరావు,వీఆర్ఓ ఎస్.వి.గనికమ్మ,సచివాలయం సిబ్బంది,పంచాయతీ వార్డు సభ్యులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించాలి: కలెక్టర్ నాగరాణి

జిల్లా టూరిజం అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్



**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -18:**జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అనువైన ప్రాంతాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంభందిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి టూరిజం అధికారులతో జిల్లా టూరిజం అభివృద్ధిపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలను ఆహ్లాదకరంగా ఉంచేందుకు బోటింగ్, వాటర్ ఫాల్స్, జిప్ రైడర్, రోబోటిక్ పౌంటైన్స్, తదితరాలు ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. పర్యాటకం అభివృద్ధికి తీరప్రాంతంలో చెప్పాల్సిన ప్రాజెక్టులను గుర్తించాలన్నారు. అలాగే వచ్చే నెల కార్తీక మాసం సందర్భంగా.సముద్ర స్నానాలకు వచ్చే మహిళకు దుస్తులు మారుచుకునేందుకు తాత్కాలిక గదులను ఏర్పాటు, మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, టూరిజం రీజనల్ డైరెక్టర్ వి.స్వామి నాయుడు, సెట్వెల్ సీఈఓ కె.ఎస్.ప్రభాకర్ రావు, జిల్లా టూరిజం అధికారి పట్టాభి పాల్గొన్నారు.

# భూ రిసర్వే గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: జెసి

జక్కరం గ్రామసభ వేదికగా మాట్లాడిన జేసి రాహుల్ కుమార్ రెడ్డి



**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -18:**భూ రీసర్వే గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం కాళ్ల మండలం జక్కరం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన రీ సర్వే గ్రామ సభకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు భూ యజమానులు నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత ప్రభుత్వంలో నిర్వహించిన రీ సర్వేలకు సంబంధించిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు జిల్లాలోని అన్ని మండలాల్లో అక్టోబర్ 18 నుండి అక్టోబర్ 30 వరకు జరగనున్న రెవిన్యూ రీ సర్వే గ్రామసభలలో దరఖాస్తుచేసుకొని వారి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని అన్నారు. రీసర్వేకు సంబంధించిన అన్ని రకాల దరఖాస్తులను స్వీకరిస్తామని సంబంధించిన గ్రామాలలో జరిగే సభలలో కానీ మండల తాహసిల్దార్ కార్యాలయంలో కానీ సంబంధిత భూ యజమానులు అభ్యంతరాలను దరఖాస్తులు ద్వారా సమర్పించాలని అన్నారు. జిల్లాలో సర్వే పూర్తయిన గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల ద్వారా సమస్యలు ఉన్న భూ యజమానులు సద్వినియోగం చేసుకుని పరిష్కరించుకోవాలని కోరారు. తాహసిల్దార్ ఆధ్వర్యంలో రెవిన్యూ, సర్వే సిబ్బంది సమస్యలను అధ్యయనం చేస్తారని చెప్పారు. రైతులు, భూ యజమానులు రెవెన్యూ కార్యాలయాలయంనకు రావాల్సిన పని లేకుండా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి కె.జాషువా, డిప్యూటీ సర్వేలు జి.మల్లికార్జున రావు, ఎస్.రాంబాబు, తాహసిల్దార్ జి.సుందర్ సింగ్, మండల సర్వే ఎం.ప్రవీణ్ కుమార్, ఆర్.ఐ లక్ష్మీ కిరణ్, వీఆర్వో, గ్రామ సర్వేలు, రైతులు, భూ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నాయకులు, కార్యకర్తల కృషి ఫలితమే..

జిల్లా సభ్యత్వ రివ్యూ సమావేశంలో రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి





రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 18 :
రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి సభ్యత్వం నమోదులో తూర్పుగోదావరి జిల్లా లక్ష పైన సభ్యత్వాలతో నాలుగవ స్థానం లో నిలిచిందని, ఎంతటి ఘన విజయాన్ని సాధించిన ఘనత స్థానిక నాయకులు, కార్యకర్తల కృషి ఫలితమేనని రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు , రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి హర్షం వ్యక్తం చేస్తూ కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. శుక్రవారం జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ కార్యాలయంలో జిల్లా సభ్యత్వ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా రాష్ట్ర ఇంచార్జ్ సిద్దార్ద్ నాధ్ సింగ్ , రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి సభ్యత్వం నమోదులో తూర్పుగోదావరి జిల్లా లక్ష పైన సభ్యత్వాలతో నాలుగవ స్థానం లో నిలిచిందని, సభ్యత్వ నమోదు కు ఇంకా సమయం ఉన్నదుందున సభ్యత్వాలు మరింత పెరిగె విధంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు.

అదే విధంగా కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ టాక్స్ నిధుల నుండి రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించిందని, గ్రామాలలో రోడ్లు మరమ్మతుల కు కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి, పోలవరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం చేస్తోందని ,వైజాగ్ స్టీల్ ప్లాంట్ని లాభాల్లోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజమండ్రి ఎయిర్పోర్ట్ ఆధునికరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రేలంగి శ్రీదేవి , కోడూరి లక్ష్మీనారాయణ, ఆడబాల రామకృష్ణ , కృష్ణ భగవాన్ ,పరిమి రాధాకృష్ణ , రొంగల గోపి శ్రీనివాస్ ,నర్సిపల్లి హారిక , ఉన్ని కృష్ణన్ , నీరుకొండ వీరన్న చౌదరి , ఏపీఆర్ చౌదరి , మాట్ల వీరంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన స్థలం పై ఉద్రిక్తత



**తాడేపల్లిగూడెం అక్టోబర్:18** మృతదేహాన్ని స్మశాన స్థలంలో ఖననం చేసే విషయంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మామిడి తోట ఆరో వార్డుకు చెందిన దళిత యువకుడు మృతి చెందాడు. శుక్రవారం ఉదయం మృతదేహాన్ని ఖననం చేయడానికి పూర్వం నుండి ఉపయోగిస్తున్న స్మశాన వాటికకు వెళుతుండగా మానవతా హిందూ స్మశాన వాటిక వాటికి సంబంధించిన కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో దళితులకు మానవతా నాయకులకు మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఖననం చేస్తామని దళితులు, కుదరదని మానవత సభ్యులు వాదోపవాదాలకు దిగారు. దీంతో పరిస్థితి ఉధృతి కావడంతో పట్టణ సీఐ, ఎమ్మార్వో, ఆర్డిఓ, మున్సిపల్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాలతో సంప్రదింపులు జరిపారు. ఒక దశలో జాయింట్ కలెక్టర్ కూడా దళితులతో మాట్లాడారు. కొద్దిరోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మృతదేహాన్ని వేరే స్థలంలో ఖననం చేశారు. ఒక దశలో హిందూ, క్రిస్టియన్ అనే వాదన రావడంతో పోలీసులు బందోబస్తు సోషల్ మీడియాలో కూడా ఈ విషయం రావడంతో ఇరువు వర్గాలకు చెందిన వారు సంఘటన స్థలానికి చేరారు. సాయంకాలం దళితులకు చెందిన పలువురు స్థానిక ఎమ్మార్వో ను కలిసి స్మశాన స్థలం విషయంలో త్వరితగతం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మార్వో దళితుల వైపు నుండి వినతిపత్రం సమర్పిస్తే దానిపై చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఆందోళనలో పలువురు దళిత నాయకులు, బిజెపి జనసేన ఆర్ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన




**కాజులూరు / రామచంద్రపురం ,పెన్‌పవర్,అక్టోబర్18:**రామచంద్రపురం మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నెలపర్తిపాడు, బాపన య్యచెరువు,పాణింగపల్లి ,సత్యవాడ,తదితర గ్రామాలలో ఆయన కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయనను ఆయా గ్రామ సర్పంచ్ లు,కూటమి నాయకులు సన్మానించారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది,పంచాయతీ వార్డు సభ్యులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళమ్మ ఆలయం వద్ద అన్న సమారాధన



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, అక్టోబర్ 18:**మహంకాళమ్మ ఆలయం వద్ద శుక్రవారం అన్న సమారాధన నిర్వహించారు. అమ్మవారికి అన్నప్రసాదం నైవేద్యంగా సమర్పించిన అనంతరం 2వేల మంది అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అద్యక్షులు యెగ్గిన నాగబాబు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో రూ 93వేలు జరిమానా

-డ్రంక్ అండ్ డ్రైవ్ రైడ్ చేపట్టిన ట్రాఫిక్ పోలీసులు



**రాజమహేంద్రవరం రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 18 :**మద్యం సేవించి వాహనం నడిపిన 20 మందిని తూర్పుగోదావరి జిల్లా ట్రాఫిక్ పోలీసులు కోర్టు ముందు హాజరు పరిచారు. వారిలో 18 మందికి ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున,మరో ఇద్దరికీ రూ.1500 చొప్పున మొత్తం 93 వేల రూపాయల జరిమానాను కోర్టు విధించినట్లు జిల్లా ఎస్పీ నరసింహా కిషోర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెలలో ఇప్పటివరకు 172 మందిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు బుక్ చేసామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, ఓపెన్ డ్రింకింగ్ చేసిన అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయన ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ వర్క్ మరియు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు జిల్లా అంతట డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ బుక్ చేసామని పోలీసులు తెలిపారు. జిల్లాలో ప్రతిరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ చేసిన వారిపై కేసులు పెడతామని, అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, వారిని కోర్టు ముందు హాజరు పరుస్తామని తెలిపారు.

## ఎండపల్లిలో పల్లె పండుగ





**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 18:**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం మండలంలోని ఎండపల్లి, ఈ రామవరం గ్రామాల్లో పలు అభివృద్ధి శంకుస్థాపన నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎండపల్లిలో క్యాటిల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన ,ఈ రామవరం లో ఫారం ఫండ్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణారెడ్డి సర్పంచ్ రామలక్ష్మి, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ,మాజీ సర్పంచ్ సూరమ్మ, మండల పరిషత్ ఏఓ సిద్దేశ్వర రావు ,పంచాయతీ కార్యదర్శి శివగణపతి ,ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ సీత దేవి బూత్ ఇన్చార్జిలు, సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు .

## విఏఏలు పంటలపై అవగాహన కలిగి ఉండాలి.

జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు.



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 18:**విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్స్ అందరూ తప్పకుండా పంటల సాగుపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు అన్నారు. మండలంలోని జొన్నాడ రైతు సేవా కేంద్రంలో ఆలమూరు సబ్ డివిజన్ లెవెల్లో గ్రామ వ్యవసాయ సహాయకులకు జిల్లా రిసోర్స్ సెంటర్ (డిఆర్సి) చే శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఆయన ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరి లోవచ్చు తెగ్గుళ్ళు, వివిధ పురుగులు పెరుగుదల గురించి, వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలు గురించి వివరించారు. అలాగే యూరియాకు, ఫోటాష్ కు బదులుగా నానో యూరియా, నానో ఫోటోష్ వాడకం యొక్క ఉపయోగాలు గురించి ఆయన తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు, విధి విధానాలు గురించి క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాట్ సెంటర్ సైంటిస్ట్ నంద కిషోర్, ఆత్మ పిడి, డిఆర్సి ఏవో మనోహర్,ఆలమూరు ఇంచార్జ్ ఏడిఏ కెవిఎన్ రమేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఎస్.లక్ష్మీ లావణ్య, కపిలేశ్వరపురం, మండపేట, రాయవరం ఏవోలు, ఆలమూరు సబ్ డివిజన్ గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## చొప్పెల్లలో ఉపాధి హామీ గ్రామసభ.



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 18:**మండలంలోని చొప్పెల్ల గ్రామపంచాయతీ వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2025-2026 ఆర్థిక ఏడాదికి 60 పనులుకు ఆమోదంతో పాటుగా చేయవలసి పనులపై గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించి, తీర్మానం చేసారు. ఇందులో ముఖ్యంగా గ్రామానికి సంబంధించిన ఐదు చెరువులు అభివృద్ధి పనులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ బి.లావణ్య, టీడీపీ మండల అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి,చొప్పెల్ల పిహెచ్సి మాజీ చైర్మన్ ఆకుల రామకృష్ణ, కార్యదర్శి యం.విజయం రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సుంకర సత్యనారాయణ గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాల్లో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి: కలెక్టర్ నాగరాణి





● మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -18:**
జిల్లాలోని పట్టణాల్లో సాంకేతికతను ఉపయోగించి మెరుగైన సేవలు అందించేందుకు గల అవకాశాలను అందిపుచ్చుకొని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.
శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని మున్సిపల్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పట్టణాల్లో మేలైన సర్వీస్ లను అందించేందుకు సాంకేతికను ఎలా వినియోగించుకోవచ్చునో ఆలోచింపచేయలన్నారు.దీని కొరకు ఇతర రాష్ట్రాల్లోని మున్సిపాలిటీల్లో సాంకేతికతను అమలు చేస్తున్న తీరును తెలుసుకొని వాటిలో ఉత్తమంగా ఉన్న వాటిని మన జిల్లాలో అమలు చేయాలని సూచించారు. పట్టణాల్లో స్వచ్ఛతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పొడి చెత్త, తడి చెత్త వేరు చేసి మాత్రమే చెత్తను సేకరించాలని ఆదేశించారు.పట్టణాల్లో డంపింగ్ అనేది ప్రధాన సమస్యగా మారిందని దీనిని సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని పార్కులలో వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిల్లలు, యువత, పెద్దవారు పార్కులను వినియోగించుకునేలా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలన్నారు. భీమవరం పట్టణంలో గుర్తించిన 11 పార్కులను వాటికి ఉన్న స్థలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా అభివృద్ధి చేయాలన్నారు. వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్స్ స్పోర్ట్స్ వంటి వాటిని కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. 21వ వార్డులో ఉన్న ఎడ్వర్డ్ ట్యాంక్ పార్క్ నందు బోటింగ్ ఏర్పాటుకు పరిశీలించాలన్నారు. వార్డు ఏమినిటి సెక్రటరీలు, వెల్ఫేర్ సెక్రెటరీ లు ప్రతి మంగళ, గురువారాల్లో పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఇంటి పన్ను, వాటర్ పన్ను తదితర పన్నులు వసూళ్లకు వినియోధాలకు ముందుగానే నోటీసును అందజేయడం, టెలిఫోన్ సందేశాలను పంపడం చేయాలని సూచించారు. పనులను సకాలంలో వసూలు చేసి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లను షాపులకు అవసరమైన మరమ్మత్తులను చేయించి వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. మున్సిపల్ ఆస్తులు ఎక్కడ ఖాళీగా ఉండరాదని వాటిని ఆదాయం మార్గంలో పెట్టుకోవాలని సూచించారు. ప్రతి పట్టణంలో స్వచ్ఛతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని షాప్స్ ముందు చెత్తను వేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని, అపరాద రుసుమును వేయాలని ఆదేశించారు. చికెన్, మటన్ షాప్స్, హెూటల్స్ వద్ద వేస్టును సేకరించి సరైన మార్గంలో డిస్పోజ్ చేయాలని సూచించారు. ఏదైనా ప్రాంతంలో అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వెల్ఫేర్ సెక్రటరీ సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి అందజేయాలని ఆదేశించారు. మెప్మా కొత్త గ్రూపులను ఏర్పాటు చేయడంతో పాటు, యానాది కుటుంబాలకు చెందిన మహిళలను కూడా గ్రూపుల్లో చేర్పించాలని సూచించారు. డి.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో వేల్పూర్ లో నిర్వహిస్తున్న మహిళా మార్టును తణుకు పట్టణానికి మార్పు చేయాలని ఆదేశించారు. పీఎం స్వనిధి రుణాలు మంజూరు చేయించేందుకు కృషి చేయాలి అన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు భీమవరం కె.రామచంద్ర రెడ్డి, తాడేపల్లిగూడెం ఎం.యేసుబాబు, తణుకు టి.రామ్ కుమార్, పాలకొల్లు బి.విజయ సరోహి, నరసాపురం ఎం.అంజయ్య, ఆకివీడు నగర పంచాయతీ జి.కృష్ణమోహన్, భీమవరం మున్సిపల్ డీఈ త్రినాధ రావు, టౌన్ ప్లానింగ్ అధికారి ఎం.శ్రీలక్ష్మి, డి.ఈలు, ఏఈలు, టిపి వోలు, ఏసిటీ లు, ఏవో లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో ను కలిసిన ఎమ్మెల్యే బత్తుల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 18 :**శుక్రవారం రాజమండ్రి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మరియు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్. కృష్ణ నాయిక్ ను స్థానిక ఆర్డీవో కార్యాలయంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజమండ్రీ డివిజన్ పరిధిలో పలు అంశాలపై చర్చించడం జరిగింది. సిటీ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం దుస్సలువాతో ఆర్డీవో ను సత్కరించారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యత ఇవ్వాలి





మొల్లేరులో శ్రమదానం

**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 18:**పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని మండల ప్రత్యేక అధికారి డి వి ఎల్ రాఘవన్ పిలుపునిచ్చారు . శుక్రవారం మండలంలోని మొల్లేరులో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామంలో పలు రహదారిలో ఉన్న చెత్తా చెదారం ను తొలగించారు. అనంతరం గ్రామంలో పర్యటించి శ్రమదానం పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీరాజ్ విస్తరణ అధికారి నర్సింగరావు, సర్పంచ్ లక్ష్మి, టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పాము అర్జున తదితరులు పాల్గొన్నారు.

## చెముడులంకలో భారీ అన్న సమారాధన.



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 18:**మండలంలోని చెముడు లంకలో శ్రీదేవి నవరాత్రి వేడుకలలో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలమూరు మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి వెంకటరత్నం, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు,పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై అన్న సమారాధనను ప్రారంభించారు. మునుపెన్నడూ లేని విధంగా సుమారు 10 వేల మందికి విందు భోజనాన్ని తలపించేలా (5 రకాల స్వీట్లు, బూరి, బజ్జి, ఐస్ క్రీమ్, పులిహోర, పలావ్, రెండు రకాల కర్రీలు, సాంబారు, పెరుగు, రైస్ తో) అన్న సమారాధన జరగటం విశేషం. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నాగిరెడ్డి సత్యానందం, గుండుమల్ల రాంబాబు, సిరంగుల సతీష్, లంకలపల్లి ఆంజనేయులు, తుమ్మ శ్రీనివాసరావు, రాయుడు వెంకటేష్, నాగిరెడ్డి శ్రీను, ఉంగరాల బాబులు, తమ్మన గణేష్, తమ్మన బసవ, తదితరులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణకు చర్యలు సర్పంచి రాజేంద్రప్రసాద్



వద్దిపర్రులో ఫామింగ్ యంత్రాల ద్వారా దోమల నివారణ చర్యలు

**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -18:** విష జ్వరాలు, ప్రాణాంతక వ్యాధుల నివారణకు దోమల నియంత్రణ చర్యలను ఎప్పటికప్పుడు చేపడుతున్నామని వద్దిపర్రు సర్పంచి వడ్లపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం వద్దిపర్రు గ్రామంలో ఫామింగ్ యంత్రాల ద్వారా దోమల నివారణ చర్యలు చేపట్టారు ఈ సందర్భంగా సర్పంచ్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛతకు భాగస్వాములు కావాలన్నారు గ్రామంలో ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలన్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలను పొడిగా ఉంచుకోవాలన్నారు. దీంతో స్వచ్ఛందంగా దోమలను నియంత్రించుకోవచ్చు అన్నారు. తద్వారా ప్రాణాంతక వ్యాధులను దూరం చేయవచ్చని తెలిపారు . ఎంపీటీసీ సభ్యురాలు విప్పర్తి శారద, టిడిపి గ్రామ అధ్యక్షుడు శీలం శ్రీనివాసరావు (వాసు) మాట్లాడారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏ ఎన్ ఎం వడ్లపాటి మాలిని, ఎం పి హెచ్ ఎ బి వెంకటరత్నం, ఆశ కార్యకర్త రాపాక విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి యువజనోత్సవములు. ప్రారంభించిన జెసి టీ నిషాంతి





● స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకుని.

**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, అక్టోబర్ 18:** జాతీయ యువజనోత్సవములలో భాగముగా 18.10.2024న యువజన సర్వీసుల శాఖ, సెట్రాజ్, కాకినాడ వారి అద్వర్యములో యువతీయువకులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి తమ నైపుణ్యమును ప్రదర్శించుకొనుటకు వీలుగా 15-29 సంవత్సరముల మధ్య వయస్సుగల యువతీయువకులకు నేపద్య విభాగములోని "సైన్స్ అండ్ టెక్నాలజీలో ఆవిష్కరణ"లో నేపద్య పోటీలు, సాంస్కృతిక విభాగములలో జానపద నృత్యం (బృందం), జానపద నృత్యం (సోలో), జానపద గేయం (బృందం) జానపద గేయం (సోలో), కథ వ్రాయడం, కవిత్వం, పెయింటింగ్ మరియు డిక్లమేషన్ పోటీలను, యువకృతిలో విభాగములో హస్తకళల కళాకారులకు పోటీలు జిల్లా కలక్టర్ వారి ఆదేశముల మేరకు డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయి యువజనోత్సవాలు-2024ను అంబేద్కర్ భవన్, అమలాపురం నందు నిర్వహించుట జరిగినది.

జిల్లా స్థాయి యువజనోత్సవములను జిల్లా జాయింట్ కలక్టర్ టి. నిశాంతి, జ్యోతిప్రజ్వలన చేసి, పై పోటీలలో పాల్గొనుటకు విచ్చేసిన వివిధ కళాశాలల విద్యార్థిని,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుచూ స్వామి వివేకానంద వారిని ఆదర్శముగా తీసుకొని చదువుతోపాటు సంస్కృతిక, క్రీడా పోటీలు మరియు సామాజిక సేవ కార్యక్రమాలలోనూ పాల్గొనవలసినదిగా పిలుపునిచ్చారు. ఈ పోటీలలో పాల్గొనడానికి 821 మంది యువతియువకులు ఆన్ లైన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకొన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా జాయింట్ కలక్టరు టి. నిశాంతి, సెట్రాజ్ ముఖ్యకార్యనిర్వహణాధికారి, కె.ఎస్.వి. కాశీ విశ్వేశ్వర రావు, న్యాయ నిర్ణేతలు మరియు సెట్రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

**పై పోటీలలో విజేతలు :**

(1) సైన్స్ అండ్ టెక్నాలజీలో ఆవిష్కరణలో ఐ. మధు సాయి ప్రథమ స్థానం, టి. లక్ష్మీ శిరీష్ ద్వితీయ స్థానం, జె. మనోజ్ తృతీయ స్థానం, (2)జానపద నృత్యం (గ్రూపు)లో పావన్ %ౘ% గ్రూప్ ప్రథమ స్థానం, వి.కె.వి. గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ద్వితీయ స్థానం, హరిత %ౘ% ఎఎస్ఎమ్ కాలేజ్ తృతీయ స్థానం, (3)జానపద నృత్యం (సోలో) లో వై. మంజీర ప్రథమ స్థానం, కుసుమ సౌమ్య ద్వితీయ స్థానం, దుర్గా మహా కల్యాణి తృతీయ స్థానం, (4) జానపద గేయాలు (గ్రూపు)లో రామచంద్రపురం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రథమ స్థానం నవ్య %ౘ% గ్రూప్ ద్వితీయ స్థానం, బత్తుల అనూష తృతీయ స్థానం, (5)జానపద గేయాలు (సోలో) లో సిద్దం శ్రీదేవి ప్రథమ స్థానం, బాబీ ద్వితీయ స్థానం, పి.చర్మిలా దీక్షిత తృతీయ స్థానం, (6)కథ వ్రాయడంలో ఆర్. లక్ష్మీ సిందూజా ప్రథమ స్థానం, ఎన్. హేమమాలిని ద్వితీయ స్థానం, కె. సౌమ్య తృతీయ స్థానం, (7) పెయింటింగ్ లో పి. యెడిమల్ల రాజు ప్రథమ స్థానం, కె. శ్రావ్య ద్వితీయ స్థానం , జి. జీవన్ కుమార్ తృతీయ స్థానం, (8)కవిత్వములో ఎన్. హేమమాలిని ప్రథమ స్థానం, పి. మణికంట ద్వితీయ స్థానం, జి. దివ్య శ్రీ తృతీయ స్థానం, (9)ఉపన్యాసంలో ఎమ్. ప్రియాంకా ప్రథమ స్థానం, ఎన్. హేమమాలిని ద్వితీయ స్థానం, వి. బాల ఆదిత్య తృతీయ స్థానం, (10) యువకృతిలో జి. కల్యాణి ప్రథమ స్థానం, ఎమ్. శ్రీచరణ్ ద్వితీయ స్థానం కె. స్వాతి తృతీయ స్థానంలలో విజేతలుగా నిలిచారు.






# ఉపాధి కూలీలకు వంద రోజుల పని ధినాలను కల్పించాలి: వ్య.కా స



**తూర్పు పాలెం పంచాయితీ వద్ద నిరసన, వినతిపత్రం అందచేత**

**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ -18:** ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు 100 రోజుల పని దినాలను కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం (వ్య.కా.స) మండల కార్యదర్శి ఎం మోజేష్ డిమాండ్ చేశారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూర్పుపాలెం పంచాయితీ కార్యాలయంవద్ద శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో టెక్నీకల్ అసిస్టెంట్ బాబురావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా మోజేష్ మాట్లాడుతూ కృష్ణాజిల్లా కంకిపాడు గ్రామసభలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నైపుణ్యం లేని పనులతో ఉపాధి కూలీలకు 100రోజులు పని కల్పించి ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు.నిత్యవసర సరకులు విపరీతంగా ధరలు పెరిగి పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు కూలి వేతనం రూ. 600 లకు పెంచాలన్నారు.వెంటనే పనులుకల్పించి వారిని ఆదుకోవాలన్నారు.కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క తీయడానికి పనికల్పించాలన్నారు. నిరోద్యోగులకు భృతి కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావు,కేతా కృష్ణారావు, కే సుబ్బారావు, వీరయ్య,కే సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

# అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

**కుటుంబ సభ్యులకు పార్థివదేహం అప్పగింత**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 18.**మండలంలో గల వనుగుమ్మ జియుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు కె సత్యం అనారోగ్యంతో మృతి చెందినట్లు మండల విద్యాశాఖ అధికారి కే కృష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం విద్యాశాఖ అధికారి అందించిన వివరాల ప్రకారం.. 1998 డీఎస్సీ బ్యాచ్ కు చెందిన కే సత్యం వనుగుమ్మ జియుపిఎస్ పాఠశాలలో గత రెండు సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. మృతుడు అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం కండివరం గ్రామ నివాసి అన్నారు. మృతుడు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మండల విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయ సంఘం నేతలు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కే రవీంద్ర వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు బి త్రినాథ్, ఎం రామకృష్ణ, బి బాబురావు, ఎం కొండపడాల్, కె సూర్యనారాయణ సిఆర్పిలు, ఎం అనిల్, హరి, గౌరీ శంకర్ లతో పాటు వర్తక సంఘం అధ్యక్షుడు ఎస్ ప్రసన్నకుమార్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.